నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం నవంబర్ 16, 2024 www.navatelangana.com

పెండెం వెంకయ్య మృతికి పలువురు నివాళులు



నవతెలంగాణ-నకిరేకల్

పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ పెండెం వెంకయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. శుక్రవారం శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేరువేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని రాయనిపాలెంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్2న మహా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అన్ని రకాల వడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ఆపార్టీ మండల కమిటీ సభ్యులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, గ్రామ కార్యదర్శి కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, నిమ్మల వెంకన్న, చిలకల వెంకన్న, పొలగాని లక్షయ్య, రావు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు పెద్దారపు లచ్చయ్య మృతి

- సంతాపం తెలిపిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు పెద్దారపు లచ్చయ్య (99) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన లచ్చయ్య తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో పాల్గొని నాటి నిజం వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటంలో తన వంతు పాత్రను పోషించారు. భూమి, భుక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటానికి రజాకార్లకు సవాలు వేసినటువంటి ఆ మహత్తర పోరాటంలో పాల్గొని నాటినుండి నేటి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేశారు. చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు ఉద్యమానికి సహకారం అందించారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆయన మృతి పట్ల ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకుడు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడాల పరుశురాములు, పిల్లుట్ల సైదులు, బొగ్గారపు శ్రీనివాస్, గజ్జి గోపి సంతాపం తెలిపారు.

పార్టీ నిర్మాణంలో లచ్చయ్య కృషి విశేషం :జూలకంటి

మిర్యాలగూడ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో పెద్దారపు లచ్చయ్య కృషి మరువలేనిదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పార్టీ నిర్మాణం కోసం, పేద ప్రజలు, కార్మిక, కర్షకుల కోసం అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం, నాటి రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించడం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల్లోనే ఉండాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ- నకిరేకల్

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆయా కేంద్రాల్లోనే ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని గోరింకలపల్లి, మంగళపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతాలను పరిశీలించి మాట్లాడారు. ముఖ్యంగా 17% తేమతో వచ్చిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపవద్దని, 6 గంటలలో ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలన్నారు. ఒకవేళ తేమశాతం కోసం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ఉంచాల్సి వస్తే వర్షం వచ్చిన తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి ధ్రువీకరించిన తర్వాతే ధాన్యాన్ని లిఫ్ట్ చేయాలన్నారు. రైతులు సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ముందుగా అమ్ముకోవాలని చివరి వరకు ఆగవద్దన్నారు. కేంద్ర నిర్వాహకులు ప్రతిరోజు తేమశాతాన్ని నమోదు చేయాలన్నారు.రైతులు సరైన తేమశాతం ఉండి తాలు,తరుగు, మట్టి పెల్లల వంటివి లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే తక్షణమే ధాన్యాన్ని అమ్ముకోవచ్చని చెప్పారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ అశోక్ రెడ్డి, డిసిఓ పత్యా నాయక్ ఉన్నారు.

నేడు జిల్లాకు డెడికేషన్ కమిషన్ రాక

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయమై ఉమ్మడి నల్గొండ జిల్లాలోని బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, ప్రజలు,సంస్థలు తదితరుల నుండి వ్యక్తిగత అభ్యర్థనలు, సమర్పణలు, సలహాలు, ఆక్షేపణల స్వీకరణ, ప్రజాభిప్రాయ సేకరణ కు శనివారం డెడికేషన్ కమిషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డెడికేషన్ కమిషన్ చైర్మెన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు, సెక్రెటరీ బి .సైదులు,ఐఎఫ్ఎస్ లు 16 న ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, ప్రజలు,సంస్థలు తదితరుల నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయమై వ్యక్తిగత అభ్యర్థనలు, సమర్పణలు ,సలహాలు, ఆక్షేపణలను స్వీకరించడం ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారని తెలిపారు. అందువల్ల ఆయా కుల స్థితి గతులపై డెడికేషన్ కమిషన్ కు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఆసక్తి ఉన్న వ్యక్తులు, నమోదిత మరియు నమోదు కానీ ఆర్గనైజేషన్లు, కుల సంఘాలు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్ మరియు ఇతర సాక్షాలతో సహా స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్లను పేర్కొనే విషయమై సలహాలు ,సూచనలు ఆక్షేపణలు, అభ్యర్థనలు, డెడికేషన్ కమిషన్ ముందు హాజరై వారి అభిప్రాయాలను సమర్పించవచ్చునితెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ప్రచురించిన నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని శనివారం ఉదయం పట్టణంలోని నాగార్జునా డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించనున్నారు. తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, పర్యాటక ప్రదేశాలు, జాతరలు, పండుగలు, వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం ఆవిష్కృతం కానుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైఎస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, ప్రముఖ సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య, డా. తండు కృష్ణ చైతన్య, డా. బండారు సుజాత శేఖర్, పున్న అంజయ్య, డా. భిన్నూరి మనోహరి, డా సాగర్ల సత్తయ్యలు అతిథులుగా హాజరుకానున్నారు. సారస్వత పరిషత్తు ఇప్పటివరకు జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూలు, రాజన్న సిరిసిల్ల, వనపర్తి, నిజామాబాద్, సిద్దిపేట, ఆదిలాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, కరీంనగర్ తదితర 19 జిల్లాల సమగ్ర స్వరూప గ్రంథాలను అందుబాటులోకి తెచ్చింది. నల్గొండ జిల్లా 20 వ ప్రచురణ. మరి కొన్ని జిల్లాల సమగ్ర స్వరూపం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సంపుటాలు పూర్తయితే వివిధ రంగాల్లో తెలంగాణ విశ్వరూపం ప్రదర్శితమయ్యే అక్షర సంపద అందుబాటులోకి వస్తుందని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె .చెన్నయ్య తెలిపారు. దాదాపు 435 పేజీలకు పైగా ఉన్న ఈ గ్రంథంలో నల్లగొండ జిల్లాకు సంబంధించిన దాదాపు పలు చారిత్రక, సాహిత్య, నైసర్గిక స్వరూపం, విద్య, కళా, సాహితీ, రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలపై ప్రముఖులు రాసిన వివిధ వ్యాసాలున్నాయి. శాసనాల శాస్త్రి గా పేరొందిన బీ.ఎన్ శాస్త్రి రచించిన నల్లగొండ జిల్లా సర్వస్వం అనంతరం సమగ్ర రూపంలో తిరిగి తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం వెలువడుతోంది.

నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న కొండ శేఖర్ జానకి నిరుపేద కుటుంబానికి నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం, నిత్యవసరాలు అంద జేశారు. వృత్తిరీత్యా సున్నాలు వేసే కొండ శేఖర్ ప్రస్తుతం ఏ పని చేయలేని పరిస్థితిలో ఉన్నాడని విషయం తెలుసుకొని వారు నిత్యవసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేష్, మంటిపల్లి కృష్ణ ప్రసాద్, గుండు విక్రమ్, చిట్టిపోలు హరిప్రసాద్, దిలీప్ పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా రవితేజ

నవతెలంగాణ-నకిరేకల్

బహుజన సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా నకిరేకంటి రవితేజ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాజ్యాధికారం సాధించే దిశగా తనకు ఇచ్చిన బాధ్యతలను నమ్మకంతో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్, జిల్లా ఇంచార్జ్ కత్తుల కాన్షిరామ్, జిల్లా ట్రెజరర్ వాసు, నియోజకవర్గ అధ్యక్షులు రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ మర్రి శోభ, నాయకులు విజయ్, సత్తయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలి

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ- మిర్యాలగూడ

ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక ఆ సంఘం భవనంలో డివిజన్‌లోని మండలాల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని, పాఠశాలలకు మౌలిక వసతులు , విద్యారంగాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు అనంతరం మండల శాఖలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి నాగమణి ,రాష్ట్ర నాయకులు బక్కా శ్రీనివాసాచారి, జిల్లా కార్యదర్శులు మోర్తల శ్రీనివాస్ రెడ్డి, ఆడోతు చిన వెంకన్న ,జిల్లా నాయకులు దయాకర్ రెడ్డి విజయలక్ష్మి చంద్రశేఖర్లు పరిశీలకులుగా ఎన్నికలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణ శాఖ అధ్యక్షులుగా కోడిరెక్క జయరాజు ప్రధాన కార్యదర్శిగా ఎండి సాజిద్ అలీ ,మిర్యాలగూడ రూరల్ శాఖ అధ్యక్షులుగా ఉస్మాన్ ,ప్రధాన కార్యదర్శిగా పులి సత్యనారాయణ, దామరచర్ల మండల శాఖ అధ్యక్షులుగా బి. శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ .శ్యామ్ కుమార్ లను ఎన్నుకున్నారు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- వృత్తిదారుల సంక్షేమానికి నిధులు పెంచాలి : బండ శ్రీశైలం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమగ్ర కుల గణన చేపట్టుట, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 42శాతం అమలు, ఏబీసీడీ వర్గీకరణ, చేతి వృత్తిదారులకు ఉపాధి మెరుగుపరుచుట చర్యలు చేపట్టాలని తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం, జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, నియోజకవర్గ కన్వీనర్ కొండ వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 16న వస్తున్న ఐఏఎస్ కమిటీ,18న బీసీ కమిషన్ సభ్యులకు బహిరంగ లేక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 129 కి పైన బీసీ తరగతులు ఉన్నాయని, నేటికి ఈ తరగతులలో అత్యధిక శాతం సాంప్రదాయ వృత్తుల పై ఆధారపడి జీవిస్తున్నవారు సుమారు 27 రకాల చేతి వృత్తిదారులు ఉన్నారని తెలిపారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తుల పోటీకి వృత్తిదారులు తట్టుకోలేక పోతున్నారన్నారు. వీరి ఉత్పత్తులను ఆధునీకరించి మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సేవా వృత్తుల లోకి కార్పొరేట్ శక్తులు శరవేగంగా దూసుకు వస్తున్నాయని, ఫలితంగా వృత్తిదారులు కూలీలుగా మారుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 11 బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు పాలక వర్గాలను నియమించి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలలో, ప్రమోషన్లలో రిజర్వేషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారిని కూడా గుర్తించి ప్రోత్సహించాలని కోరారు.

టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్తా కృషి చేయండి

- జాతీయ అధికార ప్రతినిధి నర్సిరెడ్డి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన టీడీపీని బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేయించాలని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీకి చేసిన సేవను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులుగా నియమించడంతో జన్మ ధన్యమైందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు భువనగిరి పార్లమెంటు కమిటీ కన్వీనర్ కుందారపు కృష్ణ చారి మాట్లాడుతూ 100 సభ్యత్వం కు ఐదు లక్షల ప్రమాద బీమా ఉన్నదని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంటు అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ, నాయకులు నూకల శ్రీధర్ రెడ్డి, నక్కారాంభనేష్ ముదిరాజ్, లింగాల యాదయ్య, గద్దపాటి వెంకటేశ్వర్లు, దొమ్మాటి సైదులు, అంతటి రాములు, పసుపులేటి కృష్ణారెడ్డి, నకిరేకంటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైస్ డిపోను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చింతపల్లి

రైస్ డిపోను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు వద్ద ఆకుతోట నరసింహ కాంప్లెక్స్‌లో రైస్ డిపోను ప్రారంభించారు. రైస్ దుకాణంలో సరసమైన ధరలకు లభిస్తాయన్నారు. బియ్యం నాణ్యతంగా ఉంటాయని క్వాలిటీ,క్వాంటిటీలో ఎలాంటి తేడా లేవన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ డిపో ప్రోపరేటర్ ఆకుతోట శేఖర్, గౌడ సంఘం జిల్లా నాయకులు అనంతుల పెద్ద జంగయ్య గౌడ్, అనంతుల మల్లేష్ గౌడ్, సెయింట్ మేరీ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ జాంగిర్, కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్, గోవర్ధన్ నాయక్, పరమేష్ యాదవ్, సాంబార్ దేవేందర్, జంగారెడ్డి, ఆకుతోట ప్రవీణ్, జెల్లా నరసింహ,పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మాదరి వెంకటయ్య శుక్రవారం మృతిచెందాడు. మృతదేహాన్ని మండలకేంద్రానికి చెందిన పగడాల సైదులు యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న నాగంటి సోమమ్మను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్రశాల వెంకటయ్య, కొచ్చర్ల చిన్న కోటేష్, జంగాల రవీందర్, మాదరి కొండలు, పెరమల కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల కనీస సౌకర్యాల కోసం కొత్త పథకం

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



నవతెలంగాణ-దేవరకొండ

గిరిజనుల కనీస సౌకర్యాల కోసం కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కొత్త పథకం ప్రారంభించడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం దర్తి భగవాన్ బిర్సాముండా 150వ జయంతి మరియు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బంజారా భవనంలో ఏర్పాటు చేశారు. ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్సర్ష్ అభియాన్ కొత్త పథకాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భగవాన్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ధర్తీ ఆభా జన జాతీయ గ్రామ ఉత్సర్ష్ అభియాన్ గిరిజన సంక్షేమం, సంకల్పం నుండి సత్వర ఆచరణ దిశగా సరైన వసతులు లేనటువంటి నివాస ప్రాంతంలోని గిరిజనులకు రహదారులు, నీళ్లు, ఆరోగ్యం ,విద్య టెలికాం, విద్యుత్ ,గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పన కోసం ఈ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకానికి జిల్లాలో 52 గిరిజన గ్రామాలకు, తండాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు.అనంతరం బంజారా మ్యాక్ సొసైటీ మరియు బంజారా ఎంబ్రాయిడరీ వర్క్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిటి డబ్ల్యూ ఓ ఎస్పీ రాజకుమార్, ఆర్డిఓ రమణారెడ్డి, ఏటి డి ఓ ఎం .శ్రీనివాస్, తాసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ప్రత్యేక అధికారి కుమారి,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,పార్వతి చందు నాయక్,లావుడి భాష, ఎన్. రవి ,ఎన్. శాంతి, యాదమ్మ, బిందు ,తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

కేటీఆర్ చెప్పే అబద్ధాలను ప్రజలు ఎవరు నమ్మొద్దని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పన్నాల గూడెం ఎమ్మెల్యే క్యాంపు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు, మూడు రోజులుగా కేటీఆర్ మాట్లాడుతున్న తీరు, వ్యవహార శైలి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బదనాం చేసే విధంగా ఉందన్నారు. పది సంవత్సరాలుగా ఒక మంత్రిగా ఉన్న వ్యక్తి కనీస విలువలను మరిచిపోయారన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేస్తారని తనకు తానే రాపిచ్చుకుండని ఇంతకంటే దౌర్భాగ్యం ఏముంటుందన్నారు. కొడంగల్, పరిగి, వికారాబాద్ నియోజకవర్గాలు గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అక్కడి భూముల రేట్లు పెంచి ఆ జిల్లాలో అభివృద్ధి చేసుకోవాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. కేటీఆర్ సురేష్ అనే వ్యక్తికి, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కి సూచనలు ఇచ్చి కలెక్టర్ మీద దాడి చేయించిందే కాకుండా తిరిగి దొంగే దొంగ అన్నట్టు కేటీఆర్ ప్రచారం చేసుకుంటుండన్నారు. బిఆర్ఎస్ హయాంలో భూ నిర్వాసితుల గోసలు కో కొల్లలు అని, కొందరు గద్వల్ లో కిరోసిన్ పోసుకుని అడ్డుకున్న వదల్లేదని తెలిపారు. మల్లన్నసాగర్ కొండపోచమ్మ నిర్వాసితులకు భూసేకరణలో నష్టపరిహారం ఇవ్వలేదన్నారు.ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుంటే కేటీఆర్ కుట్ర పూరిత ఆలోచనలు చేయడం తగదని హెచ్చరించారు. దాడి చేసిన మీ కార్యకర్తలను పార్టీ నుండి బహిష్కరించి అధికారులను క్షమించమని అడగాలని హితవు పలికారు. దాడికి పాల్పడిన వారి ఆధారాలను పరిశీలించి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ సమావేశంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య టిపిసిసి మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శాంతి స్థాపనకు సైన్స్ ఓ సాధనం



నవతెలంగాణ-నకిరేకల్

దేశాల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందించడానికి సైన్సు ఒక సాధనంగా మారిందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో జన విజ్ఞాన వేదిక డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి లో సైన్సు పాత్ర అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతికి విజ్ఞానాన్ని ప్రసాదించే ఒక శాస్త్రంగానే సైన్స్ మిగిలిపోకుండా శత్రుదేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడానికి ఆధునిక కాలంలో సైన్సు విఫలం కాని దౌత్య వ్యూహంగా రూపుదిద్దుకుందన్నారు. ఈ సదస్సులో జె వి వి నల్లగొండ జిల్లా కార్యదర్శి గంగాధరి భద్రయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వంటెపాక నగేష్, జె వి వి కార్యకర్తలు, సైన్స్ అభిమానులు కోకిల, సి హెచ్. శ్రీనివాస్, విజయలక్ష్మి, అశోక్, సుధాకర్, శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, రవీందర్, సురేందర్, స్వామి పాల్గొన్నారు.

23న నల్లగొండలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 23న నల్లగొండలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం సదస్సు జయప్రదం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కోరారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సదస్సు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 వ తారీఖున నల్గొండ జిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును ప్రతి గ్రామం, పట్టణం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు దైవసత్యం, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు అంజన్న, మాచర్ల సైదులు చింతలపూడి చిన్న రాములు, లింగాల వెంకన్న,ఎడ్ల రమేష్, మచ్చ ఏడుకొండలు రేగురి రాము, కోట విజయ్ కుమార్, మామిడి సైదులు, వడ్డె రాజు వేములపల్లి మాజీ ఎంపీపీ పుట్టల కృపయ్య మాజీ ఎంపిటిసి ఇజ్రాయిల్, మాజీ కౌన్సిలర్ సోమ సుందర్, వల్దాసు సురేష్, దైద వెంకటేశ్వర్లు, పుట్టల శ్రీనివాస్ దైద శ్రీనివాస్, కొత్తపల్లి సైదులు, వింజమూరి లలిత , దైద సురేష్, నుకపంగా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతుల డివిజన్ అధ్యక్షునిగా శంకర్



నవతెలంగాణ -శాలిగౌరారం

మండలంలోని మనిమద్దె గ్రామానికి చెందిన దొంతూరి శంకర్ ఆదర్శ రైతుల డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆదర్శ రైతుల సమావేశం జిల్లా కార్యదర్శి బట్ట శివ,బిక్షం, అధ్యక్షతన నిర్వహిం చారు. డివిజన్ అధ్యక్షులు దొంతూరి శంకర్ మాట్లాడుతూ ఆదర్శ రైతులను వెంటనే తిరిగి నియమించాలని కోరారు.

'రాష్ట్రస్థాయిలో విద్యార్థులు విజయం సాధించాలి'



నవతెలంగాణ కోదాడరూరల్

రాష్ట్రస్థాయిలో విద్యార్థులు విజయం సాధించాలి అని ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి అన్నారు. శుక్రవారం నడిగూడెం మండలం పరిధిలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ ముగిసింది. నాలుగు రోజులపాటు తొమ్మిది పాఠశాలల విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందారు. ఓవరాల్ ఛాంపియన్ నడిగూడెం విద్యార్థులు గెలుచుకున్నారు. అంతేకాకుండా పలు క్రీడలలో గెలుపొందగా విజేతలను ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి, వైస్ ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో గెలుపొందేందుకు ఇప్పటినుంచి ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు. జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్తీక పౌర్ణమి వేడుకల్లో ...మాజీ మంత్రి, ఎమ్మెల్యే

నవతెలంగాణ-అర్వపల్లి



కార్తీక పౌర్ణమి వేడుకను పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సూర్యాపేట కౌన్సిలర్ మెరిశెట్టి సుధ-శ్రీనివాస్ దంపతులు కళ్యాణ మహోత్సవాని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి-సునీత దంపతులు, మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్-కమల దంపతులు స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపికా యుగెందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండ గాని సోమేష్ గౌడ్ మెరిశెట్టి ఉపేందర్, సతీష్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, వల్లపు గంగయ్య తాటికొండ సీతయ్య పాల్గొన్నారు.

యాసంగి సాగుకు సిద్ధం..

- నారుమళ్లు దున్నుతున్న రైతులు
- సన్నాల సాగుకు మొగ్గు

నవతెలంగాణ-మునగాల

వానాకాలం పంటలు కోయడం దాదాపుగా ముగియ వస్తుండడంతో యాసంగి పంటల సాగు కోసం రైతులు సిద్ధమవుతున్నారు. ఈ వానాకాలంలో సాగు చేసిన వరి పంటలను నూర్పిడి చేస్తూనే మరో వైపు వేసంగి నారుమళ్ల దుక్కులు దున్నుతున్నారు. ముందస్తుగా వరి నాట్లు వేస్తే వేసవి కాలం వచ్చే లోపు నీటి ఎద్దడి వడగళ్ల వానలు అకాల వర్షాల నుంచి తప్పించుకో వచ్చనే ఆలోచనలో రైతులు ఉన్నారు. ఈ ఏడాది డిసెంబర్ మూడో వారం కంటే ముందుగానే రైతులు వరి నాట్లు పూర్తి చేసే అవకాశం వుంది. ఈ ఏడాది ఆగస్టు నాలుగో వారం సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చెరువులు కుంటలు అలుగులు పోశాయి. భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో మండలంలోని 11రెవిన్యూ గ్రామాల పరిధిలో 21,118 ఎకరాల్లో రైతులు వరి పంటలును సాగు చేశారు. రెవిన్యూ గ్రామాల వారీగా వరి సాగు వివరాలను పరిశీలిస్తే నేల మర్రి రెవిన్యూ లో 2449 ఎకరాలు తాడువాయిలో1701, ఎస్ఎంయ పేటలో 778, మాధవరంలో877, రేపాలలో 2595, కలకోవలో 810మునగాలలో 3,789, గణపవరంలో 977, కొక్కిరేణిలో 1661, బరాకత్ గూడెం 2220, ఆకుపాముల రెవిన్యూ పరిధిలో 3261 ఎకరాల్లో వరి పంటలు సాగయ్యాయి.



యాసంగిలోనూ భారీగా వరి సేద్యం !

వానాకాలానికి ఏమాత్రం తీసిపోని విధంగా ఈ యాసంగి సీజన్లో కూడా రైతులు వరి సేద్యం చేసేందుకే ఆశక్తి చూపుతున్నారు. చెరువులు, కుంటలు, బోరు బావులు, ఎన్నెస్పీ ఎత్తిపోతల పథకాలు, ఎస్ఆర్ఎస్పీ కాల్వల కింద రైతులు అత్యధికంగా వరిసేద్యం చేసేందుకు ఆరాటపడుతున్నారు. వరి విత్తనాను సిద్ధం చేసుకుంటున్నారు. సన్నరకం వరి ధాన్యానికి మంచి ధరలు పలకటంతో చింట్లు హెచ్ఎంటి వంటి రకాల విత్తనాలకు రైతులు ప్రాధాన్యత ఇస్తున్నారు. హెచ్ ఎం టి రకం120 రోజులు, చింట్లు130రోజులకు పంట చేతి కందుతుంది. ఇంకా అధిక దిగుబడులనిచ్చే పద్మ కలికి వంటి రకాలు140 రోజుల కాల పరిమితిగా వుంటుంది. నీటి ఎద్దడి లేని రైతులు ఈ విత్తనాలను నాటుతున్నారు. ఎకరానికి 40బస్తాలకు పైగానే దిగుబడులు వస్తాయని రైతులు పేర్కొంటున్నారు. గత రెండు మూడేండ్లుగా రైతులకు సన్న రకాల పంటపై మరింత ఆసక్తి పెరిగింది. అంతకు ముందు వేసంగిలో నూ టికి నూరు శాతం రైతులు దొడ్డు రకం వైరైటీ(1010) రకాన్ని సాగు చేసే వారు.ప్రస్తుతం ఆయకట్టు ప్రాంతాల్లో ఆ రకాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు.నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో దొడ్డు రకం పంటలను కొంత వరకు సాగు చేయటం కని పిస్తుంది. సన్న రకాలకు మన దే శంతో పాటు ఇతర దేశాల్లో కూడా మంచి డిమాండ్ వుండటంతో రైతులు ఈ పంట వైపు మొగ్గు చూపుతున్నారు. కల్లాల్లో వున్న పచ్చి ధాన్యాన్నే వ్యాపారులు అందుకు పోతున్నారు.కోనుగోలు కేంద్రాల్లో కూడా రైతుకు ప్రభుత్వం క్వింటా ల్ కు 2320 ధర ను అందించే విధంగా నిర్ణయించింది. దీంతో రైతు లు ధర తోపాటు దిగుబడులలో నూ సన్నాలే మేలంటున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచకాలకు హద్దేలేదు



- మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు హద్దేలేకుండా పోయిందని, ఇందిరమ్మ ఎమర్జెన్సీని తలపించేలా రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని మాజీ ఎంపీ, బీఆర్యస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు బాంబులు పేలతాయని బెదిరింపులకు గురి చేస్తున్నారని బిఆర్యస్ పార్టీ ఉద్యమ పార్టీ అని నాయకులు ఎవ్వరికీ భయపడరని స్పష్టం చేశారు. కేసీఆర్ చరిత్రను ఎవరు చేరపలేరన్నారు. రాష్ట్రంలో పాలన వదలి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారని విమర్శించారు. లగిచెర్లలో రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కుంటే ఎవరూ ఊరుకోరన్నారు. కేటీఆర్ని అరెస్ట్ చేస్తే తెలంగాణ సమాజం బగ్గుమంటదని జాగ్రత్త అన్నారు. అంతేకాకుండా ప్రజలకు అన్యాయం చేస్తామంటే ఊరుకోమని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సారథ్యంలో పెద్ద ఎత్తున ప్రజాఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, నెమ్మది బిక్షం, తూడి నర్సింహా రావు, బండారు రాజా తదితరులు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకన్న



నవతెలంగాణ-పెన్ పహాడ్

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయుటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన లచ్చుమల్ల వెంకన్న ఎంపికయ్యారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం పెద్దగూడెం పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న లచ్చుమల్ల వెంకన్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయుటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల చీదేళ్ల గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. వెంకన్న విద్యార్థి దశనుండే విద్యార్థి ఉద్యమ నాయకునిగా సామాజిక సేవలో ముందుండి, తెలంగాణ ఉద్యమంలో, టియుటిఎఫ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించగా, తెలంగాణ ఉద్యమంలో 2012 జనవరి 12 నుండి 17వ తేది వరకు సూర్యాపేట నియోజకవర్గం మొత్తం జేఏసీతో కలసి పాదయాత్ర చేశారు. అంతేకాక భువనగిరిలో సెప్టెంబర్ లో తెలంగాణ సన్నాహక సదస్సు వేలమందితో నిర్వహించడమే కాక చౌటుప్పల్ లో మూడవ రాష్ట్ర మహాసభ నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యమానికి ఊపిరి ఊదారు. ఈ సందర్భంగా లచ్చుమల్ల వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్ను ఎన్నుకున్న కార్యకర్తలకు ధన్యవాదములు తెలియచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఎలను వెంటనే మంజూరు చేయాలని, జిఓ 317 భాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు.

పశుగణన కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పశుపోషకుల ఆర్థిక బలోపేతానికి ప్రతి అయిదు సంవత్సరాలకి ఒక మారు దేశవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని స్థానిక పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి.పెంటయ్య శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని పశు పోషకుల వద్ద ఉన్నటువంటి వాస్తవ పశువుల సంఖ్యను గణించడానికి శుక్రవారం నుండి ఫిబ్రవరి మాసం వరకు ఇంటింటికీ పశువుల లెక్కింపు సర్వే నిర్వహిస్తున్నామని, ఆవులు గేదెలు గొర్రెలు మేకలు కోళ్లు కుక్కలు పందులు కుందేళ్లు గుర్రాలు మొదలగు మొత్తం 16 జాతులకు సంబంధించిన పశువుల లెక్కను పక్కాగా సేకరించడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహించే ఒక్కో ఎన్యూమరేటర్కి నెలకి 1000 చొప్పున నాలుగు నెలలకి 4000 ఇండ్లు, ప్రతీ నెలకి చరవాణి వాడకానికి 1000 రూపాయలు, బ్యాటరీ పవర్ బ్యాంకుకి 1500, పశువులు ఉన్నా లేకున్నా సర్వే చేసిన ఇంటికి ఒక్కంటికి రూపాయలు 8.15 చెల్లించబడునని అలా ఒక్క ఎన్యుమారేటర్కి సర్వే చేసినందులకు మొత్తం రూపాయలు చెల్లించబడునని



పట్టణంలో చదువుకొని కాళీగా ఉండే యువకులు ఎవరైనా పశుగణ నిర్వహించడానికి ఆసక్తి ఉంటే ప్రాంతీయ పశువైద్యశాలలో సంప్రదించాలని సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ వెంట మండల పశువైద్యాధికారి డా మధు, అరుణ, ప్రశాంత్, చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.

రైతుల పట్ల వ్యతిరేక విధానాలను విడనాడాలి

- బీఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి



నవతెలంగాణ-నేరేడుచర్ల

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వ్యతిరేక విధానాలను విడనాడాలని బీఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి అరాచకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నడుస్తుందని, ప్రభుత్వం రైతులు పండించిన పంటకు 500 బోనస్ గిట్టుబాటు ధర కల్పించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సొంత నియోజకవర్గమైన హుజూర్నగర్లో రైతులు వడ్లను అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు దొండపాటి అప్పిరెడ్డి, అరి బండి సురేష్ బాబు, చెన్నబోయిన సైదులు, చందమల్ల జయ బాబు ,అనంత శ్రీనివాస్ గౌడ్, కడియం వెంకటరెడ్డి, చిత్తలూరి సైదులు, రాపోలు నవీన్, పల్లెపంగ నాగరాజు, ఎల్లబోయిన లింగయ్య యాదవ్, సైదిరెడ్డి, పిచ్చిరెడ్డి ,ఎల్ నాగార్జున, మార్కండేయులు పాల్గొన్నారు.

ధాన్యపు రాశులను పరిశీలించి సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-గరిడేపల్లి



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్నా.. నేటికీ ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలోని కీతవారిగూడెం గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని సీపీఐ(ఎం) మండల బృందం ఆధ్వర్యంలో సందర్శించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రూ.500 బోనస్ ఇస్తానని చెప్పేసి ఇప్పటికీ రైతాంగం 50శాతం వరి ధాన్యం చేతుల్లోకి వచ్చి వ్యాపారస్తులు ముందుకు రాకపోవడం మూలాన రైతాంగం ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇంకా ఆర్డర్స్ రాలేదు ఈరోజు వస్తాయి రేపు వస్తాయని చెప్పేసి ఐకెపి సెంటర్ల నుంచి సమాధానం రావటం మూలాన దిక్కుతోచని పరిస్థితిలలో రైతులు ఉన్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం అయింది చేతల్లో లేదని యాకూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సైదయ్య దోసపాటి బిక్షం ఎమగాని వెంకటేశ్వర్లు యల్లావుల నారాయణ మీసాల మట్టయ్య రావిరాల శీను పాల్గొన్నారు.

ధరలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

ధాన్యానికి ధరలు తగ్గకుండా అ ధికారులు ప్రత్యేక చర్యలు చేప ట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజిక కార్యకర్త గంధం సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఖరీఫ్లో రైతులు పండించి న వరి ధాన్యానికి రోజు రోజుకు ధరలు తగ్గిపోతున్నాయని ఆవేద న వ్యక్తం చేశారు.ప్రభుత్వం కోను గోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్ప టికీ రైతులకు ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు.తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బం దులకు గురి చేయటంతో వారు కోనుగోలు కేంద్రాలకు వెళ్ళటం లేదని గుర్తుచేశారు. ప్రయివేటు వ్యా పారస్తులు కూడా వడ్ల ధరలను తగ్గించటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు.కనీ సం క్వింటాల్ ధాన్యానికి 2వేలు కూడా రావటం లేదని తెలిపారు. పచ్చి ధాన్యానికి కూడా మద్దతు ధర అందే విధంగా ప్రభుత్వం చ ర్యలు తీసుకోవాలని సూచించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో వాసవి షాపింగ్ మహల్ యజమాని గుండ శ్రీనివాస్ కూతురు తేజస్విని మరియు సంగీత్ నిచ్చితార్థానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదిచారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు డిసెంబర్ 17న నియోజకవర్గంలోనీ మండలాల వారిగా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆడహాక్ కమిటీ చైర్మన్ భూలోకరావు, కన్వీనర్ కర్తయ్య ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. అనంతగిరి మండలం ఉదయం 8:00గంటలకు మోతె మండలం ఉదయం 9:30 గంటలకు. నడిగూడెం మండలం 11 గంటలకు. మునగాల 12:30 గంటలకు, కోదాడ రెండు గంటల 30 నిమిషాలకు. చిలుకూరు నాలుగు గంటలకు మండలాలలో ఎన్నికలు నిర్వహించబడునని తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొన వలసిందిగా కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పిలుపు



తుంగతుర్తి..

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 29, 30 డిసెంబర్ 1వ తేదీలలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వీఎన్ భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ మహాసభల సందర్భంగా 29వ తేదీన సూర్యాపేటలో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సర కాలంలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాలు పోరాటాలు రాబోయే కాలంలో అనుసరించే విధానాలు చర్చించి నూతన కమిటీ ఎంపిక జరుగుతుందని, ఈ మహాసభలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు సుదర్శన్, ఎల్లయ్య, ముత్తయ్య, దేవరాజు, వెంకన్న, యాదగిరి, జానయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

మోతె: సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సంబంధిత మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ సభకు మండలం నుండి వందలాదిమందిని సమీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ బీవీ రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మల్లు లక్ష్మి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సభల విజయవంతానికి ప్రజలు హార్దిక, ఆర్థికంగా తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు కే సత్యనారాయణ నాగం మల్లయ్య జీఎస్ కిన్నెర పోతయ్య చర్లపల్లి మల్లయ్య జంపాల స్వరాజ్యం దోసపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు



మోతె..

మద్దిరాల: జిల్లా కేంద్రంలో జరగనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కల్లేపల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. జిల్లా మహాసభల సందర్భంగా 29వ తేదీన రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, కోలాట ప్రదర్శనలు భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పోలోజు సైదులు మండల కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్, దీకొండ రంగయ్య బొబ్బిలి వీరయ్య, కందుల బ్రహ్మచారి, చిదిరాల నారాయణ, పెరుమాళ్ళ మోష,బద్దం మల్లారెడ్డి,ఆకుల రమేష్,కన్నె వీరన్న పాల్గొన్నారు.



మద్దిరాల..

చింతలపాలెం: సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) మేళ్లచెరువు చింతలపాలెం మండల కమిటీ సమావేశంలో వారు జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. బహిరంగ సభకు ప్రజలు, కార్మికులు, రైతులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



చింతలపాలెం..

ఈ సమావేశంలో మేళ్లచెరువు చింతలపాలెం మండల కార్యదర్శులు వట్టేపు సైదులు, కందుల సుందర్ మౌలేశ్వర్ రెడ్డి, ప్రజా సంఘాల జిల్లా నాయకులు రేపాకుల మురళి, పార్టీ మండల కమిటీ సభ్యులు జంగాల పుల్లయ్య, ఎస్కే జానిమియా, బత్తుల సైదులు, పాలెల్లి వెంకటేశ్వర్లు, ఆనంద్, అచ్యుతరావు, స్వామి, అశోక్, గుండు సైదులు, ఎరబోలుమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్యాపేట: ఈనెల 29 నుంచి నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం



సూర్యాపేట

చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటీలో విలీన గ్రామమైన పదోవార్డు కుప్పిరెడ్డి గూడెంలో మహాసభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ మహాసభ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మేకనబోయిన సైదమ్మ, రజిత, త్రిటౌన్ కార్యదర్శి యాదగిరి, సూర్యాపేట రూరల్ కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు చెరుకు సత్యం, సత్యనారాయణరెడ్డి, రామ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి, జాన్రెడ్డి, బిక్షం, శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'ముక్కోడు స్కిట్'

నవతెలంగాణ-కోదాడరూరల్



నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా విద్యార్థులు శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముక్కోడు స్కిట్ అందరిని అలరించింది. నేటి సమాజంలో జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ముక్కోడు స్కిట్ ఎంతగానో ఆకట్టుకుంది. నేడు సమాజంలో రోజురోజుకు స్వార్థం పెరిగిపోతుంది. అవసరాలకు మనుషులను ఉపయోగించుకోవడం సదరు మనిషికి కష్టం వచ్చినప్పుడు పట్టనట్లుగా వ్యవహరించడం ఆదుకోకపోవడం సర్వసాధారణమైనది. ఇలాంటి పరిస్థితులను గమనిస్తూ ముక్కోడు స్కిట్లో పలు దృశ్యాలను ప్రదర్శించడం జరిగింది. చూసేవారి హృదయాలను చలింప చేసింది. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలపాటి వాణి కుమార్తె కస్తూరి కావ్య ఈ స్కిట్ కథను రూపొందించి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించి జోనల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ప్రదర్శించారు. స్కిట్టుకు కథ, దర్శకత్వం అంత కస్తూరి కావ్య నిర్వహించింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టీస్ చేయించి వేదికపై ప్రదర్శించగా ప్రతి ఒక్కరూ అభినందించారు. ఈ కథలో ముక్కోడుఅందరికీ అడిగిన వెంటనే సహాయం చేస్తుంటారు. కవులు, కళాకారులు, మేధావులు, విద్యావంతులు ప్రతి ఒక్కరూ సదరు ముక్కోడుసహాయాన్ని తీసుకుంటారు. సహాయం పొందిన వారికి ప్రయోజనం కలుగుతుంది. లబ్ది పొందుతారు. కానీ సదరు ముక్కోడికిఆపద వచ్చినప్పుడు, ఇబ్బందుల్లో ఉన్నప్పుడు లబ్ది పొందిన వారంతా పట్టనట్లుగా వ్యవహరిస్తారు. ప్రయోజనం పొందాము కదా సహాయం చేద్దామని ఆలోచన చేయకపోవడం గమనర్హం. సమాజంలో జరుగుతున్న సంఘటనలు కళ్ళకు కట్టినట్లుగా ఈ స్కిట్ లో వివరిస్తూ ప్రదర్శించారు. సహజంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన కనీస బాధ్యత సమాజంలో నివసిస్తున్న ప్రజలకు ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ఆకట్టుకోవడంతో ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు అభినందించారు. కథ, దర్శకత్వం వహించిన కావ్య ను కూడా అభినందించారు.

సమగ్ర కులగణన ద్వారానే బీసీలకు న్యాయం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కులగణనను విజయవంతం చేయాలని, కులగణన ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు పిలుపునిచ్చారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బీసీ కులాల, వివిధ పార్టీ నాయకుల సమక్షంలో బీసీ సమగ్ర కులగణన చైతన్యవాల్ పోస్టర్ను విడుదల చేసి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా ఏ పార్టీ



కూడా సమగ్ర కులగణన చేయలేదని అన్నారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో కాంగ్రెస్ ప్రకటించిందని దానికి కట్టుబడి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి కులానికి కూడా వారి యొక్క జనాభా దామాష ప్రకారం బడ్జెట్ కేటాయించడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అనేక రకాల సంక్షేమ పథకాలలో అన్ని కులాలకు కూడా అవకాశాలు కూడా దొరకడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పెద్దబోయిన అజయ్,కొండ రాజు, బ్రహ్మం, యాదగిరి,ఎల్సోజు చంటి,కటకం వెంకటేశ్వర్లు,పులుసు వెంకటనారాయణ,పులుసు వెంకన్న, కటకం సూరయ్య, అంబటి రాములు,పెండెం మసూదన్, అక్కినపల్లి రాములు, సంజీవ, ఎండి రఫిక్, రవి, గోపగాని రమేష్, కోరుకొప్పుల నరేష్ పాల్గొన్నారు.

సుదర్శన క్రియతో.. ఆరోగ్యం, ఆనందం

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ తూముల గిరిజ



నవతెలంగాణ-హుజూర్నగర్

సుదర్శన క్రియ వల్లనే ఆరోగ్యం ఆనందంతో పాటు మానవులకు అనేక ప్రయోజనాలు ఓనగూరుతాయని హుజూర్నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ తూముల గిరిజ అన్నారు. గురువారం విజయవాడలో జరిగిన మహా సత్సంగ్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆమె మాట్లాడారు. తనకు 2005లో రెండు మోకాళ్ళకు నొప్పులు వచ్చాయని ప్రముఖ ఆస్పత్రులకు వెళ్లగా.. మేజర్ ఆపరేషన్లు చేయాలని రూ.20 లక్షలు ఖర్చుఅవుతుందని, బరువులు మోయొద్దని డాక్టర్లు సూచించారని తెలిపారు. 2007లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ శ్రీనివాసరావుకు తన పరిస్థితిని తెలియజేయగా 90 రోజులు సుదర్శన క్రియ చేయమని సూచించడంతో చేశానని తనకు మోకాలి నొప్పులు పూర్తిగా తగ్గాయని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా సుదర్శన క్రియ చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఇప్పుడు తాను సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలియజేశారు. ఇప్పటికీ తాను తిరుపతి మెట్లు ఎక్కి దైవదర్శనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఇన్ని ప్రయోజనాలు ఉన్న సుదర్శన క్రియ ప్రారంభించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీకి ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

మాజీ ప్రధాని, పండిట్ చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెహ్రు, ఇతర జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. విద్యార్థులు పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి పాతబస్టాండ్ ఆవరణలో ఉన్న నెహ్రు విగ్రహానికి పులమాలలేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పలు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేం దర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హాజీ ఉల్ హర్మైన్ గంధం ఊరేగింపు



నవతెలంగాణ-భువనగిరి

ఈ రోజు భువనగిరి పట్టణం లోని హజ్రత్ సయ్యద్ హబీబ్ ఉల్ హసన్ హాజీ ఉల్ హర్మైన్ 495 ఉర్స్‌షరీఫ్ దర్గా గంధం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇ ఉస్మానియా ఇస్లాంపుర నుండి సమద్ చౌరస్తా మీదుగా హైదరాబాద్ చౌరస్తా వరకు సాగింది.దర్గాయి షరీఫ్ చేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంధం సమర్పించి చాదర్, పూలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి మహ్మద్ షంషీర్ అలీ, మహ్మద్ అమ్జద్ అలీ, మహ్మద్‌ఇంతియాజ్ అలీ, మహ్మద్ బాబర్‌అలీ,అమీన్ మైమన్, కదీర్ పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని తమ రచనల ద్వారా ఎండగట్టండి

- ఎర్రజెండా గొప్పతనాన్ని,పోరాటాలను ప్రజలకు తెలియజేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

మతోన్మాదాన్ని తమ రచనల ద్వారా ఎండగట్టండి.ఎర్రజెండా గొప్పతనాన్ని,పోరాటాలను ప్రజలకు తెలియజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు.శుక్రవారం పట్టణంలోని కందాల రంగారెడ్డి భవన్‌లో సీపీఐ(ఎం) మూడో జిల్లా మహాసభల విజయవంతం కోసం రచయితల వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను, మనువాద భావజాలాన్ని ఎదుర్కోవడానికి రచయితల రచనలు ఉపయోగపడాలన్నారు.సీపీఐ(ఎం) ఎర్రజెండా చేస్తున్న ప్రజాఉద్యమాలను కళారూపాల ద్వారా తెలియజేయాలని కోరారు.జిల్లాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ప్రజాఉద్యమాలు నిర్వహించి రైతులకు, వ్యవసాయ కూలీలకు,కార్మికులకు, అసంఘటిత కార్మికులకు అండగా



నిలిచిందన్నారు.దేశంలో పదేండ్ల బీజేపీ పాలనలో అన్ని వర్గాలపై అనేక రకాలైన దాడులను పెంచిందని విమర్శించారు.ఒక్క దిక్కు ధరలపెరుగుదల, మరోవైపు మతోన్మాదం పేరుతో ప్రజలపై భారాలు మోపుతూ విభజన చేస్తూ ఈ దేశాన్ని అతులాకుతలం చేస్తున్నారని విమర్శించారు.ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నేటి పాలకులు అవలంబిస్తున్న అన్ని విధానాలపై పాటలు, ఆటలు, పల్లె సుద్దుల ద్వారా,వీధి నాటికల ద్వారా చైతన్యం చేస్తున్నామని తెలిపారు.రానున్న కాలంలో తమ కళారూపాలను నూతన పద్ధతులలో రూపొందించి ప్రజలను ముందుకు తీసుకుపోతామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, బూరుగు కృష్ణారెడ్డి, చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పట్టణ కార్యదర్శి గోషిక కర్నాకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్, రాష్ట్ర కమిటీసభ్యులు అనంగారి భాస్కర్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, ప్రముఖ రచయిత రాచకొండ రమేశ్, రచయితలు బండి సత్తన్న, రత్నకుమార్, దుర్గేష్, ఉపేందర్, సిరిప లింగం, నాగభూషణం, పుల్లయ్య, హనుమంతు, నరేష్ పాల్గొన్నారు.

కంఠమయ్య స్ఫూర్తితో కల్లుగీత వృత్తిని రక్షించుకుందాం

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ

నవతెలంగాణ-చౌటుప్పల్

కంఠమయ్య స్ఫూర్తితో కల్లుగీత వృత్తిని రక్షించుకుందామని కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సూరమాంబ కంఠమహేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.నాడు నరరూప రాక్షసుల నుండి తాటి వనాన్ని కాపాడి కల్లుగీత కార్మికుల వృత్తికి రక్షణ కల్పించిన కంఠమయ్య స్ఫూర్తితో నేడు తాటి, ఈత వనాన్ని కాపాడుకోవాలని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడం, భూములకు ధరలు పెరగడంతో పట్టాదారులు తాటి, ఈత చెట్లను విపరీతంగా తొలగిస్తున్నారని తెలిపారు. చట్ట ప్రకారం తొలగించడానికి అనుమతి లేకున్నా ఇష్టానుసారంగా లక్షలాది చెట్లను ధ్వంసం చేస్తున్నారని చెప్పారు. దీంతో కల్లుగీత కార్మికులకు ఉపాధి దెబ్బతింటుందన్నారు. చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని 560 జీఓ ఉన్నప్పటికీ ఆచరణలో అమలుకావడం లేదన్నారు. ఈ జీఓలు అమలుచేయాలని, చెట్ల ధ్వంసం అరికట్టాలని, కంఠమయ్య స్ఫూర్తితో ప్రకృతిని పరిరక్షించుకునేందుకు కల్లుగీత కార్మికులందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకటనర్సయ్య, గ్రేటర్ హైద్రాబాద్ కన్వీనర్ ఎం.కృష్ణస్వామి, చౌటుప్పల్ మండలకార్యదర్శి అంతటి అశోక్‌గౌడ్, మారగోని అశోక్‌గౌడ్, బత్తుల లక్ష్మయ్య, మారగోని శంకరయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, కొమ్మగాని శ్రీనివాస్, చీకూరి ఈదయ్య, వలందాసు సతీశ్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభల జయప్రదానికి తోడ్పాటును అందించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-వలిగొండరూరల్

డిసెంబర్ 15 నుండి 17 వరకు చౌటుప్పల్‌లో జరగనున్న సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభల జయప్రదానికి ఆర్థిక తోడ్పాటును అందించి ఇంటింటి సీపీఐఐ(ఎం) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపు నిచ్చారు.శుక్రవారం వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఇంటింటి సీపీ(ఎం) కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న పార్టీ మూడవ జిల్లా మహాసభలు డిసెంబర్ 15,16,17వ తేదీల్లో చౌటుప్పల్ కేంద్రంలో నిర్వహిస్తున్నామని 15వ తేదీన 10 వేలమందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఆవిర్భవించి ఎనిమిదేళ్లయిన అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని దశాబ్దాలుగా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న జిల్లాలో అనేకమంది చిన్నసన్నకారు, మధ్యతరగతి రైతులు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతున్నారని, మరొకవైపు మూసీ కాలుష్య జలాలతో పండిన పంటలకు ఆదరణ లేక రైతులు ఆర్థికంగా దివాలా తీస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నా బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,గంధమల్ల రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు.ఈ



కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండలకార్యదర్శి సిర్పంగి స్వామి, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకట్‌రెడ్డి, మండలకమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి బుగ్గచంద్రమౌళి, నాయకులు దొడ్డిభిక్షపతి,వడ్డేమాన్ వెంకటయ్య, మారబోయిన నర్సింహ,వేముల నాగరాజు, కొమ్మిడిసత్తిరెడ్డి,వడ్లకొండ శంకరయ్య,ఈర్ల రమేష్, మారబోయిన ముత్యాలు,వడ్డేమాన్ రవి, దయ్యాల నర్సింహ, వరకాంతంపుల్లారెడ్డి, ఈర్ల కృష్ణయ్య, వేములబాబు, సందుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలను బలపర్చాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్

ఎర్రజెండాను ఆదరించి ప్రజా పోరాటాలను బలపర్చాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మూడో మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ పిలుపు మేరకు బీబీనగర్ పట్టణంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం డిసెంబర్ 15 ,16, 17 తేదీలలో చౌటుప్పల్ లో నిర్వహించబోయే జిల్లా మూడో మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ ఆదరించాలని, విరివిగా విరాళాలు అందజేయాలని కోరారు.జిల్లా ఏర్పడి ఎనిమిదేండ్లు గడిచినా ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతాంగం సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతు వందలాది ఎకరాలు భూములు బీళ్లుగా మారిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా పాలకులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మూసి జల కాలుష్యం నివారించడంలో పాలకులు విఫలమయ్యారని మాటలు తప్ప చేత లేవనీ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం జల కాలుష్యాన్ని నివారించి ప్రత్యామ్నాయంగా గోదావరిజలాలు అందించాలని కోరారు.జిల్లాలో నెలకొల్పిన ఎయిమ్స్ వైద్య సంస్థ పూర్తి స్థాయిలో వైద్యాన్ని అందించలేక పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్‌కు నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి ఉద్యమాల రూపొందిస్తున్నామని,ఉద్యమాలలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండలకార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్‌కుమార్, మండల కమిటీ సభ్యులు మంద కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నవజాత శిశువులకు 108 అపరసంజీవని సేవలు అమోఘం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పట్టణ కేంద్రంలో అత్యవసర నవజాత 108 శిశువుల అంబులెన్స్ సేవలు అమోఘం అప్పుడే బరువు తక్కువ పుట్టిన పిల్లలకు ఆయుష్షులు పోస్తున్నాయి. ఈనెల 13న ఓ ప్రయివేట్ క్లినిక్‌లో నెలలు నిండక ముందే కాన్పులో శిశువు జన్మించగా, ఆ శిశువు బరువు తక్కువగా ఉండడం వలన గవర్నమెంట్ జిల్లా ఆసుపత్రికి రావడం జరిగింది మెరుగైన చికిత్స కోసం నిలోఫర్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. అప్పుడే పుట్టిన శిశువు ఏడవకపోవడంతో జిల్లా ఆస్పత్రిలో ఉంటున్న108 నేనిటల్ అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో జిల్లా ఆసుపత్రి నుండి నీలోఫర్ హైదరాబాద్ ఆసుపత్రికి ప్రథమ చికిత్స అందిస్తూ హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. సరైన సమయంలో శిశువుకు అమ్ము బ్యాగ్ ద్వారా కృత్రిమ శ్వాస అందిస్తూ, నీలోఫర్ ఆస్పత్రి వరకు తీసుకెళ్లడంతో కుటుంబ సభ్యులు సంతోషం



వ్యక్తం చేశారు. 108 సేవలు చిన్నపిల్లల కోసం ఇటువంటి అంబులెన్స్ కేటాయించడం చాలా బాగుందని కొనియాడారు.

ఈఎంటీలకు అభినందనల వెలువ...

నవజాత శిశువులకు ప్రథమ చికిత్స అందించడం, ట్రాఫిక్ నియమనిబంధనలను పాటించి సమయస్ఫూర్తితో తొందరగా హాస్పిటల్ చేర్పించడంలో పాత్ర పోషించినందుకు ఈఎంటి మాధవిని, పైలట్ అభిలాషను బంధువులు అభినందించారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి



కార్తీక మాస కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో 10,26,25,28 వార్డులోని మున్సిపల్ కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల ప్రజలు నాయకులు, ఉద్యోగులు గౌరవప్రదంగా మెలగాలని అన్నారు. పట్టణ ప్రజల పరిశుభ్రత ఆరోగ్యం కాపాడే క్రమంలో వారి పాత్ర చాలా కీలకమని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులను సిబ్బందిని తక్కువ చేసి చూడరాదన్నారు.మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇప్పించిన ఘనత నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, వార్డు పెద్దలు మాటూరి బాలేశ్వర్, పలుగుల ఆగేశ్వరరావు, నాయకులు రత్న రాజశేఖర్, బింగి నరేష్, పాలడుగు శేఖర్, భూపాల్‌రెడ్డి, మున్సిపల్ జవాన్ శ్రీధర్,లైన్‌మెన్ విజయ్, మున్సిపల్ ఆటో కార్మికులు, పారిశుధ్య సిబ్బంది శంకర్‌నాయక్, కొండయ్య, రాములునాయక్, శంకర్, ప్రవీణ్, మహిళా కార్మికులు సునీత ,ఎల్లమ్మ, యాదమ్మ,లక్ష్మీ పాల్గొన్నారు.

కులగణనలో విశ్వబ్రాహ్మణ కులాన్ని పొందుపర్చకపోవడం బాధాకరం

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణనలో విశ్వబ్రాహ్మణ కులాన్ని పొందుపరచకపోవడం బీసీ కమిషనర్ మాయా చేయడం బాధాకరమని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కులనామాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచే విధంగా కులం పేరు ప్రస్తావన లేకుండా సర్వే ఫామ్ లో కేవలం వృత్తులకు కోడ్‌లు కేటాయించి వర్గీకరణ చేపట్టడం శోచనీయమన్నారు.కుల ప్రాతిపదికన బీసీ కమిషనర్ బీసీ(బి) సీరియల్ నెంబర్ 21లో విశ్వబ్రాహ్మణులు చేర్చినటువంటి ప్రభుత్వం కుల గణన సర్వేలో మాత్రం విశ్వబ్రాహ్మణ పదం తొలగించడం సమంజసం కాదన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

నవతెలంగాణ-భువనగిరి

పుస్తకం ఒక మంచి నేస్తమని, పుస్తక పఠనం ద్వారా మరింత మేధాశక్తిని పెంపొందించుకోవాలని టీజేఏసీ జిల్లా అధ్యక్షులు మందాడి ఉపేందర్‌రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎ.ఆంజనేయులు కౌన్సిలర్ ఏవీ.కిరణ్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఆర్ ఆనందం, రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.జ్ఞానేశ్వర్, చంద్రయ్య, మాటూరి బాలేశ్వర్, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్ పాల్గొన్నారు.

శ్రీశ్రీ సూరమాంబ కంఠమహేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీ సూరమాంబ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు.ఎదుర్కోలు, ఎల్లమ్మ తల్లి పూజ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, గౌడ కులస్తులు పాల్గొని శ్రీ కంఠమహేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు చేశారు. కట్నకానుకలు సమర్పించారు.

సీపీఐ(ఎం) మూడోజిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

డిసెంబర్ 15,16,17వ తేదీల్లో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) మూడో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మున్సిపల్ ప్రధానకార్యదర్శి గోషిక కర్నాకర్ కోరారు.శుక్రవారం పట్టణకేంద్రంలో మహాసభలకు విజయవంతం కోసం కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు.సభకు జిల్లా వ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. డిసెంబర్ 15న జరిగే బహిరంగసభకు వేలాదిమందితో ప్రదర్శన ఉంటుందని, మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. ప్రజలు ఎర్రజెండాకు ఆర్థికసహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీజిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, బండారు నర్సింహ, ఎండి.ఖయ్యూం, బొడ్డు అంజిరెడ్డి, గుణమోని ఐలయ్య, గోషిక సుమతి, కోడి వనతి పాల్గొన్నారు.



కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా వడపర్తి ఆగచెర్వును నింపాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో ఆగ చెరువుని కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా నీళ్లు తేవాలని సింగిల్‌విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ అన్నారు.శుక్రవారం ఆయన హనుమాపురం, వడపర్తి రైతులతో కలిసి చెరువును పరిశీలించి మాట్లాడారు.ఈ చెరువులో నీళ్ల లేక చుట్టుపక్కన బోర్లు ,బావులు పూర్తిగా గ్రౌండ్ వాటర్ తగ్గడంతో వడపర్తి రైతులు హన్మాపురం రైతులు నార్లు పోసుకోలేక బోర్లు పెట్టిన ఒక మడికి నిండడానికి 4 రోజుల సమయం పడుతుందని,ఈ గ్రామాలలో సాగు నీరుతో పాటు తాగునీరుకు కూడా ఇబ్బందులు జరిగే ప్రమాదం అన్నారు. తక్షణమే ఈ సంబంధిత అధికారులు ,స్థానిక ఎమ్మెల్యేలు వెంటనే ఈ గ్రామాల రైతులను దృష్టిలో పెట్టుకొని వెంటనే రిజర్వాయర్ ద్వారా నీళ్ల విడుదల చేసి రెండు గ్రామాల చెరువులను నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాండాల మైసయ్య, ఎర్రబోయిన రమేష్, ఏనుగు లింగారెడ్డి,రంగ కొండలు,ఎర్రబోయిన మల్లయ్య,పన్నాల అంజిరెడ్డి,ఎర్రబోయిన ఐలయ్య,తోటకూరి యాదయ్య, సీత భిక్షపతి, సుదర్శన్, నర్సింహ,మల్లేష్ పాల్గొన్నారు.

ఓయు ప్రొఫెసర్ ఖాశీంను కలిసిన సిద్ధులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ నూతన ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ కాశీం నియమితులు కాగా శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామా నికి చెందిన గడ్డంసిద్ధులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈశ్వరిబాయి 95 వ జయంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం ఈశ్వరి బాయ్ 95వ జయంతి వేడుకలను దిన శరణ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిరిజన బాలుర వసతిగృహం ఆవరణలో నిర్వహి ంచారు. ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాది పుట్ట పద్మారావు హాజరై మాట్లాడుతూ ఈశ్వరి భాయ్, బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయిపూలే ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని సూచించారు.అనంతరం విద్యా ర్థులకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చింతల సాయి బాబా, హైకోర్టు న్యాయవాది శ్రావణ్‌కుమార్, చింతకింది సోమరుషి, వార్డెన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చేనేత యువకునికి గ్రూప్-4లో జూనియర్ అకౌంటెంట్‌గా ఉద్యోగం



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ 4 ఫలితాలు గురువారం విడుదలయ్యాయి.చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు గంజి జంగయ్య పుష్ప కుమారుడు గంజి శ్రీనాథ్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 4 ఫలితాల్లో మున్సిపల్ డిపార్ట్మెంట్లో జూనియర్ అకౌంటెంట్‌గా ఉద్యోగం సాధించాడు.ఈ సందర్భంగా గంజి శ్రీనాథ్ మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్నప్పుడే నుంచే గ్రూప్ పరీక్షలు రాయాలని కలలుకన్నానని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ 1 ఎగ్జామ్ రాసి జిల్లా అధికారిగా ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని ఒక వైపు ఉద్యోగం చేస్తూ మరోవైపు చదువుతానని తెలిపారు.

కంఠమహేశ్వర ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సురమాంబ సమేతకంఠ మహేశ్వర స్వామి కల్యాణమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కంఠమహేశ్వరస్వామి దేవాలయం అధ్యక్షులు రాపర్తి కర్నాకర్, గౌడసంఘం అధ్యక్షులు బద్దంయాదయ్యగౌడ్, గీతపనివారల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య,మొగుదాల సత్తయ్య,పాల కుర్ల యాదయ్య పాలకుర్ల సతీష్,మారగోని వెంకటేష్,నీళ్ల రాజు,దూసరి వెంకటేష్,నీళ్ల శ్రీశైలం,బొమ్మని రఘు,గణేష్,లింగస్వామి, రాజు,రాపర్తి నిఖిల్ పాల్గొన్నారు.

ధాన్యం దిగుమతులలో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ధాన్యం దిగుమతులలో రైస్‌మిల్లు యజమానులు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి (రెవెన్యూ)అన్నారు.శుక్రవారం మండలంలోని నాగారం సమీపంలోని శ్రీ వాసవి రైస్ ఇండస్ట్రీస్‌ను ఆయన సందర్శించి కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, కొనుగోలు కేంద్రం నుండి లారీలలో వచ్చిన ధాన్యం దిగుమతిని పరిశీలించారు. మిల్లు యజమానితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలనుండి లారీలలో వచ్చిన ధాన్యాన్ని సమయానుకూలంగా దిగుమతులు చేసు కోవాలన్నారు.నాణ్యత పేరుతో కొర్రీలు పెట్టి ధాన్యం కటింగ్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


వలిగొండలో..

క్రమసంఖ్య ప్రకారం ధాన్యం కొనుగోలు నిర్వహించాలి

రామన్నపేట: రిజిస్టర్లు నమోదైన క్రమసంఖ్య ప్రకారం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి స్థానిక అధికారులకు సూచించారు.శుక్రవారం మండలంలోని తుమ్మలగూడెం కొనుగోలుకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నిబంధనల మేరకు 17 శాతంలోపు తేమ ఉండేలా చూసుకోవాలన్నారు.కాంటా వేసి ఎగుమతి చేసిన ధాన్యం వివరాలను, రైతుల వివరాలను అదే రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ లాల్‌బహదూర్, మండల వ్యవసాయ అధికారి అజీజ్‌ఖాన్, డీటీ గాలయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శోభ, రాజేశ్వర్, పీఏసీఎస్ సీఈఓ జంగారెడ్డి, ఏఈఓ వెంకన్న, ఇతర అధికారులు రాములు, సాలయ్య రైతులు తదితరులు ఉన్నారు.

ఎస్సీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని జనగాం గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నిర్వహి ంచిన సమావేశంలో రాజ గోపాల్‌రెడ్డి మాట్లాడారు. కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూ నిటీహాల్ డిజైన్ రూపొందించాలన్నారు.ఈ కార్యక్ర మంలో నాయకులు మంచాల రాజేశ్వరి దశరథ,మంచాలగాలయ్య, మంచాల నర్సింహ, మంచాలజంగయ్య, మంచాల ఏసు,గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి, కప్పల నరసింహ,లోడ రవి, బెల్లంకొండ శంకరయ్య, గడ్డం శంకరయ్య, మమ్మద్ కాలేక్, శనిగల సైదులు,ఎర్ర లక్ష్మయ్య బక్కతట్ల వెంకటేష్,నాది లక్ష్మణ్ పాల్గొన్నారు.



శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరిరోజు స్వామివారికి మూర్తికుంబారాధన,చతుస్థానార్చన,నిత్యాహోమాలు,ద్వారతోరణబలి, మహాపూర్ణహుతి చక్రతీర్థం,నివేదన, తీర్థప్రసాద గోష్టి కార్యక్రమం జరిగినది.కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో శ్రీ సత్య నారాయణస్వామి వ్రతాలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు. నేడు ఆలయంలో గల హుండీలు లెక్కించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్తలు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా బయ్యన్న

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సీపీఐ(ఎం) నార్కట్‌పల్లి మండల కార్యదర్శిగా చింతపల్లి బయ్యన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ 8వ మహాసభ ఎల్లారెడ్డిగూడెం వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన మహాసభలో నూతన కమిటీ 15 మందితో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్ఎఫ్ఐ నాయకునిగా 15 ఏండ్లు పని చేసిన అనుభవం ఉందని, ప్రస్తుతం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా కొనసాగుతు నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతున్నానని తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా చెరుకు పెద్దులు ,కల్లూరి యాదగిరి,జాల యాదమ్మ, కొప్పు శ్రవన్, కుమ్మరి శంకర్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి,కట్ట రామచంద్రం, కల్లూరి కంట మహేశ్వరం, సోమన బోయిన సైదులు, భగవంత్ రెడ్డి, బొల్లెదు సైదులు,రెడ్డిపల్లి రఘు,ముప్పిడి సత్యంలను ఎన్నుకున్నారు.

తైక్వాండో జాతీయ స్థాయిలో బంగారు పతకం

- అభినందించిన ఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మధ్యప్రదేశ్ లో ఈనెల 8 నుంచి 12వ తేదీ వరకు జరిగిన 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీల్లో అండర్-14 విభాగంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఆర్ డీజీ పాఠశాల విద్యార్థిని జూనేర కుల్సుమ్ బంగారు పతకం సాధించింది. నల్లగొండ జిల్లాకు జాతీయ స్థాయి బంగారు పతకం సాధించిన మొట్టమొదటి బాలిక జూనేరా కూల్సుమ్. జూనెర కుల్సుమ్ బంగారు పథకం సాధించడం పై నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం అభినందించారు. అభినందించిన వారిలో ఎస్ఆర్ డీజీ సంస్థ యొక్క డైరెక్టర్ సంతోష్ రెడ్డి, చీఫ్ జోనల్ మనోజ్, శ్రీధర్, డీజీఎం జి.లక్ష్మణ్ రావు, జోనల్ ఇంచార్జ్ సురేష్, జోనల్ అకౌంటెంట్ క్రాంతి, ప్రిన్సిపల్ జానీ, ఉపాధ్యాయులు కోచ్ యూనుస్ కమాల్ ఉన్నారు.

ఏడాదికే ...గుంతలమయం

- గుంతలు తెలియక గందరగోళానికి గురవుతున్న భారీ వాహనదారులు
- గుంతల నుండి భారీ వాహనాలు వెళ్తుండడంతో భారీగా శబ్దాలు
- తరచూ భయాందోళనకు గురవుతున్న ప్రజలు

నవతెలంగాణ-రామన్నపేట



రోడ్లు బాగుంటేనే వాహన చోధకులు సురక్షితంగా ఉంటారు. తద్వారా కుటుంబాలు క్షేమంగా ఉంటాయి. ప్రజలు ఆనందంగా ఉంటారు. ఒక ప్రమాదం జరిగితే ఒక కుటుంబానికి భారీ నష్టం జరుగుతుంది. కుటుంబ సభ్యులు రోడ్డున పడతారు. అందుకే ప్రభుత్వ అధికారులు రోడ్డు చెడిపోతే వెంట వెంటనే మరమ్మతులను నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నూతనంగా రోడ్డు వేసి సంవత్సరం కాకముందే అంతలోనే అంతలేసి గుంతలు ఏర్పడడంతో ప్రజలు ముక్కున వేళ్ళు వేసుకునే పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారు. రామన్నపేట మండల కేంద్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి పాలకులు హడావుడిగా 3.5 కోట్ల నిధులతో మూడు కిలోమీటర్లు భువనగిరి-చిట్యాల రహదారి విస్తరణ పనులను చేపట్టారు. రోడ్డు దురువైపులా డబ్బాలను తొలగించి డివైడర్లు నిర్మించారు. కానీ రోడ్డుకు ఇరువైపులా అక్కడక్కడ ఇబ్బంది కరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను మాత్రం తొలగించకపోవడంతో అవి ప్రమాదకరంగా మారాయి. ఎలాంటి సమీక్ష లేకుండానే అరకురా నిధులతో పనులు చేపట్టడం వల్లే అంతా అసంపూర్తిగా ఉందన్న ఆరోపణలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. రోడ్డు పనులు ప్రారంభించి సంవత్సర కాలం అవుతున్న ఇప్పటికీ పనులు ఇంకా అక్కడక్కడ పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్నాయి. నూతనంగా నిర్మించిన ఈ రోడ్డులో ఇప్పటికే పలుచోట్ల రెండు మార్లు గుంతలు ఏర్పడగా అధికారులు పూడ్చారు. అయినప్పటికీ అంబేద్కర్ విగ్రహము నుండి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు ఏడు చోట్ల ఫీట్లతో గుంతలు ఏర్పడ్డాయి. ఇందులో అంబేద్కర్ విగ్రహం, పోలీస్ స్టేషన్ సమీపంలో, రైల్వే స్టేషన్ దారి వద్ద, పెద్ద మోరి సమీపంలో గుంతలు అత్యంత ప్రమాదకరంగా ఉండడంతో భారీ వాహనదారులు గందరగోళానికి గురవు తున్నారు. దగ్గరికి వచ్చే వరకు అక్కడ గుంతలు ఉన్నాయని తెలియకపోవడంతో వేగాన్ని నియంత్రించలేక తప్పనిసరి పరిస్థితులలో అలాగే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో భారీ వాహనం వెళ్లిన సందర్భంలో ఎంతో పెద్ద శబ్దం వస్తుండడంతో ప్రజలు, దుకాణదారులు భయాందోళన గురవుతున్నారు. ఫోర్ వీలర్స్ వాహనాలు గుంతలు తెలియకపోవడంతో వాహనాలు అరఫీట్ పైకి లేచి కింద పడుతూ వెళుతున్నాయి. కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేశారని, అధికారులు రోడ్డు వేస్తున్న సమయంలో అంతగా శ్రద్ధ చూపలేదని, నాటి పాలకులు పట్టించుకోలేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజల ప్రాణాలు పోకముందే ప్రభుత్వ అధికారులు పట్టించుకోని శాశ్వత మరమ్మతులు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కాంట్రాక్టర్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్



రామన్నపేట మండల కేంద్రంలో ఇటీవల వేసిన నూతన రోడ్డు ధ్వంసమై గుంటల మయంగా మారి ప్రమాదాలు జరుగు తున్నవి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీసం పర్యవేక్షణ చేయడం లేదు. ప్రజల ప్రాణాలతో ఆర్అండ్‌బీ అధికారులు ఆటలాడుకుంటున్నారు. వెంటనే రోడ్డులోని గుంతలకు మరమ్మతులు చేయాలి. నాసిరకంగా రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌పై, పర్యవేక్షణ చేయని అధికారులపై చర్య తీసుకోవాలి.

బెల్ట్ షాపుల నిర్మూలనతో గీత కార్మికులకు పెరిగిన ఉపాధి

- కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ చేసిన కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



బెల్ట్ షాపుల నిర్మూలన తర్వాత కల్లుగీత కార్మికులకు ఉపాధి పెరిగిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గీత కార్మికులకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు తాడిచెట్టు నుండి కింద పడిపోకుండా గీత కార్మికుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కిట్లను పంపిణీ చేస్తుందన్నారు. ప్రకృతి నుండి వచ్చే కళ్ళు ఆరోగ్యానికి చాలా మంచిదని సర్వరోగ నివారిణి అని అన్నారు. తన సొంత గ్రామంలో తన చిన్ననాటి స్నేహితుడు అంజయ్యగౌడు చెట్టు మీది నుండి కిందపడి ప్రమాదానికి గురైన విషయాన్ని గీత కార్మికులతో కలిసి పంచుకున్నారు. గీత కార్మికులు చెట్లు ఎక్కే సమయంలో దయచేసి తాగవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, మాజీ ఉపసర్పంచ్ పోలగోని ప్రకాష్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో పాటు నియోజక వర్గంలోని అన్ని మండల గ్రామ నా యకులు తదితరులు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతు పండించిన ప్రతి గింజను ఎలాంటి షరతుల్లేకుండా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు . కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు తేమ శాతం పేరుతో రైతులను రోజుల తరబడి కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని మండిపడ్డారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో సాగు కోసం రైతుచేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందన్నారు . కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంను కొనుగోలు చేయకపోవడంతో కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడుస్తుందేమోనని భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఏఎంసి సర్టిఫైడ్ చేసిన కాంటాలతో తూకం వేసిన ధాన్యం లోడులలో కూడా తూకం తక్కువ వచ్చిందని రైతులను , కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్న రైస్ మిల్లర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని గత ఏడాది ఓ రైస్ మిల్ కు దిగుమతి చేయగా ఒక్క లోడులోనే 3 నుండి 5 క్వింటాలలో తేడా రావడం వచ్చిందని ఇటీవల సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన మిల్లు పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య పాల్గొన్నారు.

ఆప్టికల్ దుకాణాల మీద చర్యలు తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్

నవతెలంగాణ-కోదాడరూరల్



అక్రమంగా వెలిసిన ఆప్టికల్ దుకాణాల మీద చర్యలు తీసుకోవాలి అని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్ అధి కారులను డిమాండ్ చేస్తూ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రధాన పట్టణలలో ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న ఆప్టికల్ షాప్‌ల యాజమాన్యం పేద మధ్యతరగతి ప్రజల మీద విపరీతంగా డబ్బులు దండుకుంటున్నారు. అలాగే వారికీ ఎటువంటి అర్హతలు లేకుండా కళ్ళకి సంబంధించిన టెస్టులు చేస్తు వేల రూపాయలు కంటి అద్దాల పేరుతో అమాయక ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ దందా చేస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు కోదాడ, హుజుర్నగర్, తుంగతుర్తి లాంటి నియోజకవర్గ కేంద్రంలో ఈ వ్యాపారం నడిపిస్తున్నారు. కావున ఇలాంటి వాటిని అధికారులు తనిఖీలు చేసి నిబంధన లకి విరుద్ధం గా నడుస్తున ఆప్టికల్ షాప్ లను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలి లేని పక్షం లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు.

రాజీలేని ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి మార్గం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-దేవరకొండ



కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల రాజీలేని ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన నేరేడు గుమ్ము మండల మూడో మహాసభ లో ఆయన మాట్లాడారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు పెట్టుబడుదారి వ్యవస్థను బలోపేతం చేసి వారి ఎదుగుదలకు ఉపయోగపడ్డారన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మికులపై అదనపు భారము మోపి పని గంటలు పెంచి అనేక రకాల ఇబ్బ ందులకు గురి చేస్తుందని విమర్శించారు. కులమతాలను రెచ్చ గొడుతూ బిజెపి దేశంలో కాలం వెళ్లదీస్తుందని అన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిధులు కుదిస్తూ దూరం చేసే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వ మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో 15 రకాల నిత్యవసర వస్తువుల సరుకులను రేషన్ ద్వారా అందించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో రైతు కార్మిక యువజన విద్యార్థి మహిళా వ్యవసాయ పేదల వృత్తిదారుల సమస్యలపై పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించడానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం 11 మందితో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మూడోసారి నాగాటి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులు రాసినూరి ముత్యం అధ్యక్షతన మహాసభలో జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య, మండల కార్యదర్శి నాగటి నాగరాజు, బిజిలి లింగయ్య ,ఓడపల్లి యాదగిరి, ఎడ్ల కాశయ్య ,టేకులపల్లి దానయ్య, మూడవత.నగేష్ ,గోరేటి చంద్రయ్య, శీను నాయక్గం,గాపురం లక్ష్మమ్మ ,ఎస్ కే సైదులు,ఎన్. అచ్చయ్య,అమ్మి నాయికి, పాల్గొన్నారు.

తాజ్‌పూర్‌లో ఘనంగా కార్తీక దీపోత్సవం

- హాజరైన ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని తాజ్‌పూర్‌గ్రామంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంటు ఇన్‌చార్జి క్యామ మల్లేష్, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తాజా మాజీ సర్పంచ్ బొమ్మరవు సురేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ రాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యులకు స్వాగత్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పీర్జాదిగూడ మేయర్ అమర్‌సింగ్, మాజీ జడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్‌గౌడ్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, పీర్జాదిగూడ కార్పొరేటర్ కొడే పోచయ్య, మాజీ ఎంపీటీసీ సామల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కంచి మల్లయ్య, నాయకులు పుట్ట వీరేష్‌యాదవ్, ఓరుగంట రమేష్‌గౌడ్, పండుగకిరణ్, గుల్లనిరాజు, గంజి సందీప్‌నేత, రాంపల్లి అరుణ్‌కుమార్, ఓరుగంటి వేణు, జనగాం మహేశ్, ఎస్‌కే యాకూబ్, రాంపల్లి రమాదేవి, రాంపల్లి నాగరాజు, బీట్యాకారి లక్ష్మణ్, ఉడుత రాజు,బీట్యాకారి మహేష్ ఎస్ కే షరీఫ్, భీమునూరి భాస్కర్,రాంపల్లి అనిల్, ఎస్ కే బషీర్,బీట్యాకారి భిక్షపతి,రాంపల్లి అజయ్,పల్లెపాటి సాయి కుమార్, గుండె గళ్ళరాజు, గుండె శ్రీనివాస్,గుండె శివ, కూతాడి సురేష్,నీల భరత్,దండబోయిన బాలరాజు యాదవ్, జి శ్రీశైలం, నాగారం నరేష్,కట్యాకారి నరేష్‌గౌడ్, ప్రేమ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణం, మండల ప్రాంతాలలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో తెల్లవా రుజాము 4 గంటల నుండి మహి ళలు వచ్చి సుమారు వందలాది దీపాలు వెలిగించారు. స్థానిక మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్ తిరునగ నాగలక్ష్మి భార్గవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బండారు కుషలయ్యలు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ వార్డుల, వాడల ప్రజలు ముఖ్యంగా మహిళలు సమీప ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ప్రతి ఇంట దీపాలు వెలిగించారు. అదేవిధంగా దామరచర్ల మండలం వాడపల్లి అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో భారీగా భక్తులు ముఖ్యంగా మహిళలు భారులు తీరి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

దేవాలయం అభివృద్ధి కృషి చేస్తా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం కార్తీకపూర్ణమి సందర్భంగా మండల పరిధిలోని చిల్లపురం గ్రామంలో శ్రీరామలింశ్వర స్వామి గుట్ట మీద జరిగే జాతర ఉత్సవాలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్,చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మెన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన .ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయం చరిత్ర తెలుసుకున్నారు.అనంతపురం మీడియాతోతో మాట్లాడారు. దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి అభివృద్ధి చేస్తాన్నారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, డీసీసీ ప్రధాన కార్యదర్శులు గుత్తా ఉమా ప్రేమ్‌చందర్‌రెడ్డి, కరంటోతు భిక్షపతినాయక్, కార్యదర్శులు ముద్దంగుల బాలకృష్ణ,నోముల మాధవరెడ్డి, వాంకుడోతు బుజ్జి,ఉప్పల లింగస్వామి,మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాం, నాయకులు మెరుగు పెద్దజంగయ్య,మేకల రవి,రమేష్,పడుసగోని నర్సింహ, జక్కలి విక్రమ్,లింగంపల్లి రాజు,కరెంటోతూ శ్రీరామ్, కిషన్,రఘు,శేఖర్,రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం, పల్లివాడ, సూరారం, ఎన్నారం, కుంకుడు పాముల, ఇస్కిల్ల గ్రామాల్లో ఉన్న పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాలను శుక్రవారం పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా నంద్యాల భిక్షంరెడ్డి ధాన్యం తూకాలను, బస్తాల ఎగుమతులను పరిశీలించారు. రైతులు తగినంత తేమ శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.కొనుగోలుకేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ సురేష్, పి ఎస్ ఎస్ సి ఓ జంగారెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో సీనియర్ సిటిజన్స్‌కు 25 శాతం రాయితీ కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 60 సంవత్సరములు పైబడిన వయోవృద్ధులకు ఆర్టీసీ ప్రయాణంలో 25శాతం రాయితీ కల్పించాలని సామాజికవేత్త, విశ్రాంత ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఏపీ ప్రభుత్వం 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఆర్టీసీలో ప్రయాణించే వారికి 25శాతం రాయితీ కల్పిస్తూ ఈనెల 13వ తేదీన ఉత్తర్వులు వెలువరించిందని పేర్కొన్నారు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా వారు ఆధార్ కార్డు చూపిస్తే 25 శాతం రాయితీ వర్తిస్తుందని ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా సీనియర్ సిటిజన్స్‌కి ఆర్టీసీలో 25శాతం రాయితీ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలి



- పిడమర్తి రవి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మాదిగల జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గం స్థాయి మాదిగల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ముప్పై ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ పై అనేక రూపాల్లో ఉద్యమం చేపట్టడం జరిగిందని ఉద్యమం ఫలితమే ఏ బీ సీ డి వర్గీకరణకు ఆమోదం లభించిదన్నారు. ప్రస్తుతం జనాభా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లాలు యూనిట్ చేసినప్పుడే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. మంద కృష్ణ చెప్పిన ప్రకారం వర్గీకరణ చేస్తే మాదిగలకి అన్యాయం జరుగు తుందన్నారు. బేషజాలకు పోకుండా సానుకూలంగా ఉన్న ప్రభుత్వంతో తమ సమస్యలు విన్నవించి హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ నెల 23 నల్గొండలో ఏర్పాటు చేసిన మాదిగల సమ్మేళననికి భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండకింద గోవింద రావు, కొమ్ము శ్రీనివాస్, ఉబ్బపల్లి కాశయ్య, వట్టే జానయ్య, దైద రవి, పూర రామక్రిష్ణ, శ్రవణ్, రాజశేఖర్, మట్టయ్య సతీష్ తదితరులు ఉన్నారు.

వీడీబీ కంపెనీ నిర్లక్ష్యంతో అంజయ్య మృతి

- మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతదేహంతో రాస్తారోకో

నవతెలంగాణ-అడ్డగూడూరు



నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడని ఆగ్రహించిన మృతుని బంధువులు, గ్రామస్తులు మృతదేహంతో రోడ్డుపై శుక్రవారం బైఠాయించి రాస్తారోకోకు దిగారు. మృతుని కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రెండు గంటలకు పైగా రాస్తారోకో చేయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సంఘటన శుక్రవారం యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండలం చిర్రాగూడూర్ గ్రామం వద్ద జరిగింది. అడ్డగూడూర్ మండలం చిర్రగూడూరు గ్రామానికి చెందిన కమ్మంపాటి అంజయ్య(64) టీవీఎస్ ఎక్సెల్ బండిపై చౌల్లరామారం వెళ్లి తిరిగి గురువారం రాత్రి చిర్రగూడూరు వెళుతుండగా గ్రామ శివారులో ఎలాంటి హెచ్చరిక బోర్డులు పెట్టకుండానేషనల్ హైవే పనులు చేస్తున్న రోడ్డు రోలర్ డ్రైవర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే అంజయ్య మృతి చెందాడని, మృతుని కుటుంబానికి తగిన పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మృతుని కుటుంబసభ్యులు, గ్రామస్తులు అంజయ్య మృతదేహంతో చిర్రగూడూర్ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోకు దిగారు.మృతునిది నిరుపేద కుటుంబమని, రోడ్డు పనులు చేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే అంజయ్య మృతి చెందినందున రూ.20 లక్షల పరిహారం ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామ పెద్దలు కాంట్రాక్టర్‌తో చర్చించగా రూ.20 వేలు ఇస్తామని చెప్పగా ఆగ్రహం వ్యక్తం చేశారు.సుమారు రెండు గంటలకు పైగా బైఠాయించి రాస్తారోకో చేయడంతో వలిగొండ-తొర్రూరు రోడ్డుపై ఇరువైపులా రాకపోకలు నిలుచిపోవడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి.అడ్డగూడూర్ పోలీసులు అక్కడకు చేరుకుని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.పోలీసులు ఆందోళన విరమించాలని కోరినప్పటికీ మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఎట్టకేలకు రూ.లక్ష ఇస్తామని కాంట్రాక్టర్ అంగీకరించడంతో ఆందోళనను విరమించారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రజా సంక్షేమం గాలికొదిలేసిన ప్రభుత్వం

నవతెలంగాణ-మాడుగులపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాములపాడు గ్రామంలో ఆ పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మహిళలకు బస్సు ఫ్రీ పెట్టి ఆ బస్సులు కూడా కేవలం హైవేల మీద మాత్రం నడిచే బస్సులకు మాత్రమే ఫ్రీ అయిందన్నారు. గ్రామాల్లో బస్సులు నడవడంలేదన్నారు. గతంలో మిర్యాలగూడ నుండి కుక్కడం మీదుగా పాములపాడు వయా సూర్యాపేట వెళ్ళేది అలాగే మాడుగులపల్లి నుండి పాములపాడు మీదుగా సూర్యాపేటకు బస్ సౌకర్యం ఉండేది కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం ఫ్రీ బస్సు అని పెట్టినప్పటికీ కూడా ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేదన్నారు. వెంటనే గ్రామాల్లో కూడా బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భవిష్యత్తులో ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఊరకొండ శ్రీనివాస్,ఐతగాని విష్ణుమూర్తి,మండల నాయకురాలు కుంచెం మమత,గ్రామ శాఖ కార్యదర్శి సబ్బు రవీందర్ రెడ్డి, నాయకులు పిండి వెంకట్ రెడ్డి, చింతచెర్ల లింగయ్య, బంటు రామచంద్రయ్య అలుగువెల్లి వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలుకు ఐక్యంగా పోరాడాలి

- మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడటౌన్

ఎస్సీ వర్గీకరణ అమలుకు మాదిగ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి పోరాడుదామని మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం కోదాడ పట్టణంలో జిల్లా ఉపాధ్యక్షులు చేకూరి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఏబిసిడి వర్గీకరణ అమలకై పోరాడేందుకు మాదిగ ఉద్యోగులు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాదిగ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలు విజయవంతం కావడంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొల్లికొండ కోటయ్య, మాది గురవయ్య,ఏపూరి పర్వతాలు, పాతకోట్ల ప్రకాష్, నెమ్మది ఉపేందర్,పిడమర్తి సైదులు, నందిగామ ఆనంద్, దున్న వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, సుధాకర్, సునీల్, అక్షపతి, వెంకటేశ్వర్లు, రంగారావు, కిరణ్ కుమార్, బుచ్చారావు, రవి, పులిశ్రీను, ఏపూరి గురుస్వామి పాల్గొన్నారు.

శ్రీధర్‌కు డాక్టరేట్ భారత సేవారత్న అవార్డు

- 10వేల మంది పేదలకు ఉచితంగా కంటిశుక్లాలు తొలగింపు

నవతెలంగాణ-తుంగతుర్తి

అంధత్వంతో బాధపడుతూ వృద్ధాప్యం వల్ల వచ్చే కంటి శుక్లాలను తొలగించుకునేందుకు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లలేని పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంతో మందికి అండగా నిలిచాడు డాక్టర్ పొదిల శ్రీధర్. మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన మాజీ సైనిక ఉద్యోగి పొదిల ఉప్పలయ్య సరస్వతిల కుమారుడు శ్రీధర్ గత10 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అంధత్వంతో బాధపడుతున్న 10 వేల మంది పేదలకు కంటి శుక్ల ఆపరేషన్లు చేసి వారికి చూపును ప్రసాదించారు.



ఇతను చేస్తున్న సేవలను గుర్తించిన సమారిటన్ తీయలాజికల్ ఇంటర్నేషనల్‌తో పాటు మనం ఫౌండేషన్ ఐఎస్ఓ గౌరవ డాక్టరేట్‌తో పాటు భారత సేవారత్న అవార్డును హైదరాబాద్‌లోని 'తెలుగు సారస్వత పరిషత్'లో ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మూసా అలీఖాన్, మనం ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ డాక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డును అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం నవంబర్ 16, 2024 www.navatelangana.com

వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని యాదగిరిగుట్ట మండలం సైదాపూరం శుక్రవారం, వీరభద్రస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో ప్రత్యేకపూజలు నిర్వహించారు.



స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముక్యర్ల మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు బందరపు భిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టులో జిల్లా జడ్జిలు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కార్తీక పౌర్ణమి సందర్భంగా చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జిల్లా జడ్జిలు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శిరీష, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మొబైల్ మెజిస్ట్రేట్ సౌందర్యలు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాద వచనం అందజేశారు. అదేవిధంగా నల్లగొండ అడిషన్ కలెక్టర్ శ్రీనివాస్ ఇందిర దంపతులు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



- అభ్యర్థుల వేటలో పార్టీలు
- పోటీపడుతున్న యువకులు,ఆశావహులు



మొదలైన.. పంచాయతీ ఎన్నికల సందడి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కులగలను మొదలుతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది.రిజర్వేష న్లు మారుతాయా? లేదా?మారితే తమ పరిస్థితి ఏమిటి? ఏ పార్టీ నుంచి పోటీ చేస్తే పదవి దక్కించుకుంటాం అధికార పక్షమా, ప్రతిపక్షమా అంటూ ఎవరికి వారు ఆశాహవాదులు సమీకరణాలు చేసుకుంటున్నారు. మండలంలో 2013లో 14 పంచాయతీలకు ఎన్నికలు జరుగగా 2018 ఎన్నికల్లో 31 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జర్గనున్నాయి.ఇందులో 12 పంచాయతీలను ఎస్టీలకు,11 పంచాయతీలను జనరల్ అభ్యర్థులకు, నలుగురుబీసీ, నలుగురు ఎస్సీ అభ్యర్థులకు కేటాయించారు. ఇవే రిజర్వేషన్లు రెండు పర్యాయాలు కొనసాగుతాయని చెప్పిన బీఆర్ఎస్ అధికారంలో లేకుండా పోయింది.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ కులగణన అనంతరమే ఎన్నికలు అనడంతో కులగణనకు అనుగుణంగానే రిజర్వేషన్లు మారుతాయని చర్చించు కుంటున్నారు. డబ్బు,వ్యక్తిగత పలుకు బడి కల్గిన అభ్యర్థులకై ఆయా రాజకీయ పార్టిల నాయకులు వేట మొదలు పెడుతున్నారు. హైదరాబాద్‌కు వెళ్లి డబ్బులు సంపాదించి పదవులపై ఆశ,ఆసక్తి కల్గిన వారు సర్పంచ్ పదవులకై లాబీయింగ్ నడిపిస్తున్నారు.ఏ పార్టీనుండి బరిలో నిలిస్తే గెలుస్తామని లెక్కలు తీస్తున్నారు.ఇప్పటికే కొందరు ఆ పార్టిల ముఖ్య నాయకుల చుట్టూ తిరుగుతున్నట్టు ప్రచారం జర్గుతుంది. యువకులు రాజకీయ రంగ ప్రవేశం చేసేందుకు కులాలు,యువజన సంఘాల వారీగా సమావేశాలు పెట్టుకుంటున్నారు.ఆయా పార్టీల నుంచి పోటీ చేసే అవకాశం రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనే గట్టి నిర్ణయంతో ఉన్నట్టు తెలుస్తుంది.

కాంగ్రెస్ పరిస్థితి: గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య పెరిగిపోతుంది.ఒక్కో గ్రామంలో 5 నుంచి 10మంది వరకు పోటీదారుల పేర్లు వినిపిస్తున్నాయి.ఆ పార్టీ అధికారంలో ఉండడమే ఇందుకు ప్రధాన కారణం.ప్రభుత్వం వద్ద అధిక నిధులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తారనే ప్రజల నమ్మకంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీ ల సంక్షేమ పథకాలు,తమ వ్యక్తిగత పలుకుబడి గెలుపుకు సునాయాసం మౌతుందని భావిస్తున్నారు. పదవులు దక్కించుకోవాలనుకున్న వారంతా ఇప్పటికే ఆయా పార్టీల నుంచి కూడా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. చేరికల సమయంలో తమకు కచ్చితంగా పదవి ఇస్తానని హామీ ఇవ్వకపోయినా మీరు నా మనస్సులో ఉన్నారంటూ చెప్పినట్టు గుర్తు చేస్తున్నారు. మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఏ పార్టీ మారితే ఆ పార్టీ మారిన కార్యకర్తలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారంటూ ఆందోళన చెందుతున్నారు.ఇన్నేళ్లు పార్టీ అధికారంలో లేకపోయినా ఆపార్టీనే నమ్ముకొని ఉన్న తమకు అవకాశం రాకపోతే సొంత పార్టీ అభ్యర్థి నైనా ఓడించేందుకు వెనుకాడేది లేదని హెచ్చరిస్తున్నారు.

బీఆర్ఎస్ పరిస్థితి:పదవుల కోసం పార్టీని విడాలనుకున్న వాళ్లంతా ఇప్పటికే కాంగ్రెస్ గూటికి చేరారు.కాంగ్రెస్ తో తలపడి తాడో పేడో తేల్చు కోవాలనుకుంటున్న వారే ఉన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల వైఫల్యాలను ఎండగడతో గెలవాలనుకుంటున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచితబస్సు పథకం మినహాయిస్తే రూ.2 లక్షల రుణమాఫీ,రైతులకు అందని రైతుబంధు,మహిళలకు అందని బతుకమ్మ చీరలు,పెరుగని పెన్షన్లు,అందని ఇందిరమ్మ ఇండ్లు,రూ.2500 ల నగదు వంటి అనేక వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు సంసిద్ధులవతున్నారు.కాంగ్రెస్ వ్యతిరేక శక్తులను కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

వామపక్ష పార్టీల పరిస్థితి

వామపక్ష పార్టీలైన సీపీఐ సార్వత్రిక ఎన్నికల ఎన్నికల నుంచే ఒప్పందం కుదుర్చుకుంది. కొత్తగూడెంలో సీపీఐ తరఫున కూనంనేని పోటీ చేశారు.మిగిలిన అన్నిచోట్ల కాంగ్రెస్‌కు మద్దతిచ్చింది.అదే ఒప్పందాన్ని కొనసాగిస్తూ వస్తున్న సీపీఐ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ ప్రభావం కలిగిన కొన్ని స్థానాల్లో పోటీ చేసిన సీపీఐ(ఎం) మిగిలిన స్థానాల్లో కాంగ్రెస్ కే మద్దతు ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇస్తున్న సిపిఐ(ఎం) ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూనే ఉంది.ఆరు గ్యారంటీ పథకాల వైఫల్యాలను,హైడ్రా దూకుడును వ్యతిరేకిస్తున్న వామపక్ష పార్టీలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోతాయా? లేక ఇతర పార్టీతో అవగాహన పెట్టుకుంటాయనే చర్చ జరుగుతుంది. వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఐ(ఎం)లు నియోజకవర్గంలోని గ్రామాల్లో గెలుపోటములను ప్రభావితం చేయగలిగిన ఓటుబ్యాంకును కలిగి ఉన్నాయి.

బీజేపీ పరిస్థితి

మునుగోడు నియోజకవర్గం నారాయణపురం మండలంలో బీజేపీ పరిస్థితి ఆఖరి స్థానమే అంటున్నారు.గత ఎన్నికల్లో అరకొర స్థానాలు దక్కించుకున్న ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసిపోవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.బీఆర్ఎస్ అందుకు సుముఖంగా ఉందా? లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.బీజేపీకి గ్రామాల్లో అంత ఓటుబ్యాంకు లేకపోయినప్పటికీ మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా పువ్వు గుర్తుకు ఓటేసే అలవాటు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేశారన్న చర్చ జరుగుతుంది.

గ్రూప్ -3 పరీక్షాకేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఈ నెల 17,18 వ తేదీలలో గ్రూప్ -3 పరీక్షలు జరుగుచున్నందున భువనగిరి పట్టణంలోని దివ్యబాల స్కూలులో ఏర్పాటుచేసిన సెంటర్ ను శుక్రవారం కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు.అభ్యర్థులకు కలెక్టర్ కీలక సూచనలు చేశారు.ఈ నెల 17,18 తేదీ లలో గ్రూప్ -3 పరీక్ష జరుగుతున్నందున పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే (ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు) పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేయడం జరుగుతుందన్నారు.పరీక్ష రాసే అభ్యర్థులు తమ సెంటర్లను ఒక్కరోజు ముందుగానే చూసుకోవాలన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-3 హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.పరీక్షాకేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్‌ను ఏ4 సైజ్ పేపర్‌లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు.హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ అటెస్ట్‌తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్‌సైట్‌లో



పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు.పరీక్షాకేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే (9:30 గంటలకు) గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు.పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమవెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయపాలనకు సూచికగా ప్రతి అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు.

రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రైతులు పండించిన ధాన్యాన్ని ఏ యొక్క గింజ కూడా వదలకుండా దాన్యం కొనుగోలు సాఫీగా జరగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు . శుక్రవారం భువనగిరి మండలం లోని నందనం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 372 కొనుగోలు కేంద్రాల ద్వారా ఈరోజు వరకు 9302 మంది రైతుల దగ్గర నుండి 97,812 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమైనది. దానిలో 88845 టన్నుల ధాన్యాన్ని జిల్లా మిల్లర్లకు అందజేయడమైనది. జిల్లాలో మొత్తం 226 కోట్ల విలువైన ధాన్యం సేకరణ జరిగింది , దానిలో ఇప్పటివరకు 76 కోట్ల రూపాయలను 3046 మంది రైతులకు వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందనారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్లోడ్ చేసి రైతుల యొక్క వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియ జరుగుతుందా లేదా అని రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులు తెచ్చే దాన్యం నిబంధనల ప్రకారం తేమ శాతం స్వయంగా పరిశీలించి, రైతులకు అన్యాయం జరగకుండా మద్దతు ధర కల్పించాలని, తూకంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉండాలని, రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు చేసి, కాంటా వేసిన వెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కులగణన సర్వే తీరును పరిశీలించిన రాష్ట్ర స్థాయి బృందం

నవతెలంగాణ-దేవరకొండ



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తీరును రాష్ట్ర స్థాయి బృందం శుక్రవారం దేవరకొండ మండలంలో పరిశీలించారు.శుక్రవారం రాష్ట్ర స్థాయి బృందం అధ్యక్షులు రవిచంద్ర నాయకత్వంలో ఈ బృందం దేవరకొండ మండలం కొమ్ముతాండ లో సర్వే తీరును పరిశీలించారు.సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు, కుటుంబ యజమానుల తోపాటు, ప్రజలతో ఈ బృందం సర్వే గురించి మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. సర్వే వల్ల ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ప్రశ్నించారు. కుటుంబ యజమానులు నేనావత్ జుమాలి, మరో యజమాని నేనావత్ దస్నులు మాట్లాడుతూ తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, సర్వేకు వచ్చినవారు వివరాలు,ఆధార్ వంటివి అడగగా వివరాలను చెప్తున్నామని తెలిపారు. అనంతరం దేవరకొండ మున్సిపాలిటీలోని 2 వార్డులో రాష్ట్ర బృందం సర్వే తీరును పరిశీలించారు. 2 బ్లాక్ ఎన్యుమరేటర్ చంద్రమౌళి చేస్తున్న సర్వే ప్రక్రియను బృందం పరిశీలించారు.అనంతరం సర్వే చేసిన ఫారాలను మున్సిపల్ కార్యాలయంలో ట్రంకు పెట్టెలలో భద్రపరచగా వాటిని రవిచంద్ర బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృందంలో జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, దేవరకొండ ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి ,తహసిల్దార్ సంతోష్ కిరణ్, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 2,3,4వ తేదీల్లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్



డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున కోరారు. మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో ఆ పార్టీ నల్గొండ మండల కమిటీ సమావేశం కట్ట అంజయ్య అధ్యక్షతన జరిగింది. జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడ దారులకు అనుకూలంగా పాలన కొనసాగిస్తాయని, ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజల అభివృద్ధి ఏజెండా పక్కకు పోయి పెట్టుబడిదారులు దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన వరి పత్తి వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, కొండా వెంకన్న, నలపరాజు సైదులు, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్, మనుపటి ఎల్లయ్య, మల్లెబోయిన లింగస్వామి, కొత్త అంజయ్య, గోలి వెంకటమ్మ, జానయ్య, కండె యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని 21వ వార్డు శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలాన్ని కేటాయించి ఇండ్లు నిర్మించడం కోసం కేంద్రం ఐదు లక్షలు, రాష్ట్రం 5 లక్షలు మొత్తం పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామని హామీ సంవత్సరం గడిచిన అమలు చేయకపోవడం విచారకరమన్నారు.. రేషన్ కార్డు లేని నిరుపేద కుటుంబాలకు వెంటనే రేషన్ కార్డులను ఇవ్వాలని, పేద ,మధ్యతరగతి మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఆ పార్టీపట్టణ కమిటీ సభ్యులు మహమ్మద్ ఇక్బాల్ సాజిద్, 21వ వార్డు శాఖ కార్యదర్శి సలిహోజు సైదాచారి, సభ్యులు అన్న భీమోజు పద్మ, శివ, సుజాత, ఆడిపోజు నర్సింహచారి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముత్తిరెడ్డిగూడెంలో సదరు సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో గురువారం రాత్రి శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదరు సమ్మేళనమును యాదవులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కైరంకొండ వినోద్‌కుమార్ హాజరై, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి తన వంతు ఆర్థికసాయం అందజేస్తానని తెలిపారు. ఈ సదరు సమ్మేళనంలో పెద్దగొల్ల శెట్టి ఐలయ్య, సారిగొల్ల కూకుట్ల బొజ్జయ్య,మాజీ సర్పంచ్ మాకోల సత్యయ్యయాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల మల్లేష్, ఉపాధ్యక్షులు శెట్టి నర్సింహ, ప్రధానకార్యదర్శి నోముల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు జక్కుల మల్లేష్, శెట్టి శ్రీశైలం, మాకోళ్ల రాజు, నోముల మధు, పసుల మధు, మాకోళ్ల మణికంఠ, కూకట్ల నాగరాజు, ఏశమైన శివ, బొడ్డు శ్రీశైలం, కూకట్ల మహేష్, నోముల రామకృష్ణ, బోడుసు బాలకృష్ణ, మాకోళ్ల మల్లేష్, అందె చంద్రశేఖర్, జక్కుల సందీప్, మణికంఠ, గణేష్ పాల్గొన్నారు.

సందడిగా యాదాద్రి దేవాలయం

- కార్తీకమాస రద్దీతో గుట్ట ఆలయం కళకళ
- భారీగా వ్రతాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి .శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండి సత్యనారాయణ స్వామి వ్రతాలు ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలతో భక్తులు వ్రతాలు నిర్వహించారు . వ్రతాల అనంతరం భక్తులు గుట్ట ఆలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . కార్తీక శుద్ధ పౌర్ణమి సందర్భంగా ప్రధాన ఆలయంలో ఆకాశదీపము ను ఆవిష్కరించారు విష్ణు పుష్కర్ ని శివాలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది, అన్నవరం తర్వాత యాదాద్రి ఆలయంలోనే సత్యనారాయణ వ్రతాలు అధికంగా నిర్వహిస్తారు. గత ఏడాది ఈ ఆలయంలో 1758 వ్రతాలు తర్వాత నిర్వహించగా ఈ ఏడాది 1832 వ్రతాలు జరిగాయి .భక్తుల ద్వారా యాదాద్రి ఆలయానికి కార్తీక పౌర్ణమి రోజు 50.1,22,940 ఆదాయం సమకూరింది. స్వామివారికి 1200 మంది భక్తులు తలానిలాలు సమర్పించారు. దర్శనానంతరం ప్రసాద కొనుగోలు కూడా భక్తులు బారులు తీరారు.కొండ క్రింద గోశాల తులసి వనంలో కూడా భక్తుల సందడి కనిపించింది.

అమెరికా అందాల పోటీల్లో చండూరు అమ్మాయి

నవతెలంగాణ-చండూరు



అమెరికాలో ప్రవాస ఆంధ్రుల, భారతీయుల హవా రోజురోజుకు పెరుగుతూ పోతుంది. అమెరికా రాజకీయాలల్లో కూడా భారతీయుల ప్రాబల్యం పెరిగి పోతుంది. తాజాగా నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రానికి చెందిన బావండ్ల రిషిత అమెరికా అందాల పోటీల్లో గెలుపొంది మరోసారి తెలుగు వారి సత్తాను చాటి చెప్పింది . 2024-25 సంవత్సరానికి గాను నవంబర్ 11న వాషింగ్టన్ లో జరిగిన మిస్ టీన్ ఇండియా డబ్ల్యూ ఏ, మిస్ ఫిలాంత్రఫీ యూనివర్స్ పోటీలలో గెలుపొంది ఈ నెల 14న అవార్డు అందుకున్నట్లు ఆమె తండ్రి బావండ్ల మాణిక్యం తెలిపారు. భరతనాట్యం అరంగ్రేటంలోనే నిర్విరామంగా:మూడు గంటలు ఆమె నాట్యం చేయటం పట్ల పలువురు ఆమెను అభినందించారు. కరాటే లో కూడా బ్లాక్ బెల్ట్ విభాగంలో ఆమె ప్రావిణ్యం సంపాదించినట్లు తెలిపారు. బావండ్ల రామలచ్చయ్య సత్తమ్మల మూడవ కుమారుడైన బావండ్ల మాణిక్యం పద్నాలుగు సంవత్సరాల క్రితం ఉద్యోగరీత్యా అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. అమెరికాలో ఉంటూ భారతీయ సంప్రదాయాలు కొనసాగిస్తూ వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ చండూరు కు చెందిన యువతి అమెరికా అందాల పోటీల్లో విజయం సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 25న ఆమె చండూరుకు రానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వికలాంగుల హక్కుల సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-చిట్యాల

వికలాంగుల హక్కుల సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారంపట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్‌మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు నెలకు 6000 పెన్షన్, చేయూత పెన్షన్ 4000 ఇస్తామని, ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని, కానీ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అయినా ఇంతవరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని అన్నారు. నవంబర్ 26వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద వికలాంగుల మహ గర్జన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామా రవీందర్ రెడ్డి ,వేలుపల్లి మధు ,అంతటి శ్రీను, కొత్త సుధాకర్, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ రైతులను పునరుద్ధరించాలి

నవతెలంగాణ-చింతపల్లి



ఆదర్శ రైతులను పునరుద్ధరించాలని ఆదర్శ రైతుల దేవరకొండ మండల అధ్యక్షులు రేనయ్య గౌడ్, డిండి మండల అధ్యక్షులు చాట్ల గెల్వలయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక పరిధిలో ఏర్పాటుచేసిన ఆదర్శ రైతుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆదర్శ రైతులను పునరుద్దీకరించి విధుల్లోకి తీసుకుంటామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రైతులను బలోపేతం చేసే శక్తి కేవలం ఆదర్శ రైతులకు మాత్రమే ఉంటుందన్నారు. ఆదర్శ రైతుల పునరుద్ధరీకరణ చేపట్టి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం చింతపల్లి మండల ఆదర్శ రైతుల మండల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఆదర్శ రైతుల చింతపల్లి మండల అధ్యక్షులుగా పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన పడకండి మదర్ ను ఆదర్శ రైతుల మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నెల్వలపల్లి గ్రామానికి చెందిన కడారి మల్లయ్య యాదవ్, యామిని కృష్టారెడ్డిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పాతి రెడ్డి వెంకట్ రెడ్డి, రామావత్ మోత్య ను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా ఎల్లంకి రాధాకిషన్, గొంది సుధాకర్ రెడ్డిని ఎన్నుకున్నారు. కోశాధికారిగా భాస్కర్ శర్మని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జే లింగమయ్య డిండి జాయింట్ సెక్రెటరీశైలేశ్వరం యాదవ్, కే నారాయణ, కురుమేటి రామకృష్ణ, కురుమేటి మహేందర్, రెడ్డగోని యాదయ్య, ముదిగొండ నారయ్య, ఎల్లంకి రాధా కిషన్ పిల్లి సోమయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు .

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

కార్యకర్తలకు, నాయకులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని కల్మల్ చెరువు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన బీఆర్ఎస్ నాయకుడు రామ్ సైదులు కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి ఈ ప్రాంతంలో బిఆర్ఎస్ అభివృద్ధి కోసం కృషిచేసిన రామ్ సైదులు మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. పార్టీ కోసం పని చేస్తే నాయకులు కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుంది అన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం ఆయన అందజేశారు. అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శీలం అనంతు రెడ్డి సత్యనారాయణ రెడ్డి తల్లి శీలం మట్టమ్మ ఇటీవల స్వర్గస్తులు కావడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మట్టమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల సైదిరెడ్డి, డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి, కడియం వెంకటరెడ్డి, గుగులోతు కృష్ణ నాయక్, గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, పేట శివారెడ్డి, వీరమల్ల సుందరయ్య, లంకె పల్లి నాగార్జున, కంబాలపల్లి వెంకటనారాయణ, షేక్ దస్తగిరి, కుక్కునూరు గోవర్ధన్, నట్టే సైదయ్య, ఒట్టే ఎల్లయ్య యాదవ్, షేక్ హుస్సేన్, బచ్చలకూరి నాగ శేఖర్, శ్రీను, ఉమ్మడి కృష్టారెడ్డి, షేక్ హుస్సేన్, రేగట్టి వెంకటేశ్వర్లు, షేక్ లతీఫ్, బండ్ల వెంకటరెడ్డి, పోతురాజు చంద్రయ్య, పోతురాజు రాములు, మూలగుండ్ల ప్రతాప్ రెడ్డి, షేక్ రఫీ, ఎడవెల్లి కోటిరెడ్డి, పాశం పెద్ద వెంకటరెడ్డి పాల్గొన్నారు.



గ్రూప్- 3 పరీక్షల స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయ ప్రతినిధి



గ్రూప్- 3 పరీక్షల స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. అక్కడ భద్రపరిచిన ప్రశ్నాపత్రాలు ,ఇతర కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్ .జి. కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్- 3 పరీక్షల స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ,కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ భద్రతపై ఆర్‌సీఓలు, చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచనలు చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షల నిర్వహణ విషయమై ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు . కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, నల్గొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

సీపీ ఐ(ఎం) మండల కార్యదర్శిగా దైద శ్రీను

నవతెలంగాణ-త్రిపురారం



మండల కేంద్రంలో సీపీఐ (ఎం) మండల 8వ మహాసభలో మండల కార్యదర్శిగా దైద శ్రీనును ఎన్నుకున్నారు. 11 మంది తో మండల కమిటీనిఎన్నుకున్నారు. మండల కార్యదర్శి దైద శ్రీను మాట్లాడుతూ మండలంలో ప్రజలసమస్యలపై పోరాటం చేస్తామన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామిలన్ని అము చేసేవిధంగా ప్రజలను చైతన్య పర్చి ఉద్యమాలు రుపొందించుకొనే కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలు ప రెషన్ కార్డులు, ఇల్లు. ఇళ్ళ స్థలాలు, పించన్లు, రెండు లక్షల రుణమాఫీ. రైతుబంధు,ఉచిత కరెంటు, గ్యాస్ రాయితీ రైతులకు బ్యాంకు ఋణాలు ఇవ్వలని వీటిని అన్నింటిని ప్రభుత్వం అమలు చేసే విధంగా పోరాటాలు చేయాలని మహాసభ మహాసభ తీర్మానించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, మండల గోగుల ఇద్దయ్య, చందనబోయిన రామచంద్రు. చందనయి అంజయ్య, వల్లపుదాసు వెంకటయ్య, రెమడల రాములు, దైద జానకమ్మ, జానీ,అన్నెపాక వెంకటయ్య జో నల్లగొండ నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- శాలిగౌరారం

మండలంలోని గురజాల గ్రామంలో ఉడుగు వెంకటయ్య, మృతి చెందడంతో పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కరణలకు నిమిత్తం 5000 /- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించడం జరిగింది.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన కాకులరపు ప్రతాప్‌రెడ్డికి, ముఖ్యమంత్రి సహాయ నిధిని నుండి మంజూరైన రూ.52వేల చెక్కును శుక్రవారం మోత్కూర్ సింగిల్ విండోచైర్మెన్ పేలపుడి వెంకటేశ్వర్లు, ప్రతాప్‌రెడ్డికి అందజేశారు.

మునుగోడు నియోజకవర్గంలో కరెంటు సమస్య ఉండొద్దు

- విద్యుత్ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ -మునుగోడు

మునుగోడు నియోజకవర్గం లో కరెంటు సమస్య ఉండకూడ నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు ఇవ్వాలన్నదే తమ లక్ష్యం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గానికి సంబంధించిన యాదాద్రి భువనగిరి , నల్గొండ జిల్లా విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 57 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన అనంతరం ఆ నిధుల పనుల తీరుపై చౌటుప్పల్ డివిజన్ నల్గొండ డివిజన్ దేవరకొండ డివిజన్ అధికారులతో సమీక్ష చేశారు. ఈ సమీక్షలో మంజూరైన నిధులను ఏ ఏ పనులకు కేటాయించారు, పనులు ఎంతవరకు అయ్యాయి అనే విషయాలపై క్షుణ్ణంగా ఆరా తీశారు. సబ్ స్టేషన్లలో ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు, గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు, గృహాల పైన ఉన్న లైన్ల తొలగింపు, రోడ్ల మధ్యలో ఉన్న పోల్స్ తొలగింపు, ఓవర్ లోడ్ సమస్యలు వాటిని ఎలా అధిగమించాలి అనే విషయాలపై చర్చించారు. గృహాలలో సౌకర్యాలు పెరిగిన ద రిమిలా గ్రామాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచాల్సిన అవసరం వాటికి ఎన్ని నిదులు అవసరం అవుతాయనే అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎటువంటి కరెంటు సమస్యలు ఉన్నాయో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలన్నారు.

ఇప్పుడు వచ్చిన నిధుల తో పాటు, అవసరమైతే మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో విద్యుత్ సమస్య లేకుండా చేస్తానని వాటికి సంబంధించిన అన్ని రకాల నివేదికలను సమర్పించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు విద్యుత్ అధికారులతో కలిసి ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా మండలాలు గ్రామాల్లో ఉన్న సమస్యలను నాయకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నాయకులు చెప్పిన సమస్యలను నోట్ చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు.



ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు


నాగార్జునసాగర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

కార్తీక పౌర్ణమి సందర్భంగా నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయల సమూహంలో శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఉసిరికాయ దీపాలు వెలిగించారు. కృష్ణ నది తీరాన భక్తులు నీటిలో కార్తీక దీపాలను వదిలారు . స్థానిక శివాలయాలలో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా హిల్ కాలనీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆలయ పూజారులు రాధాచార్యులు, వెంకటాచార్యుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

నకిరేకల్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళా భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

చండూరు : మున్సిపల్ కేంద్రంలోనూ ,మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలతో దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరి చెట్టుకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో శ్రీ శ్రీ పార్వతీ శంభో లింగేశ్వరాయ నమః హర్దిక దామోదరాయ నమః కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని, వల్లాల గ్రామంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు దీప ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టగూరి నరేష్, ల్గొన్నారు. పార్వతీశంభులింగేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు చేసి దీపాలు వెలిగించారు.

మిర్యాలగూడ రూరల్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని శివాలయం, ఉమామహేశ్వరస్వామి దేవాయాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు షరబిరాల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పానుగోతు ఛత్రపతినాయక్, కోశాధికారి నింగు రాంబాబు, నాయకులు కూన్‌రెడ్డి నాగేందర్‌రెడ్డి, కోల సైదులు, నాగుబండి విశ్వనాథం, పావచెన్నారెడ్డి, కూనల గోపాలకృష్ణ, గగ్గనపల్లి కరుణాకర్‌రెడ్డి, గుణగంటి శ్రీనివాస్, మూల రాజిరెడ్డి, సోమ ప్రభాకర్, శంకర్‌నాయక్, నాగునాయక్, సైదులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

భువనగిరి : శ్రీ భవాని రామ లింగేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. ఆలయ కమిటీ సభ్యులు కంది కొండ సహదేవ్. గోదా వెంకటేశ్వర్లు,తంగెళ్ల శ్రీధర్


భువనగిరి

పాల్గొన్నారు. శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ కొల్లూరి రాజు, పురపాలక సంఘం చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , దాతలు నరాల శంకర్ మేస్త్రి, బొంతల సంజీవ మేస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు కార్య స్వాతి నాగరాజ్, సోమ రవీందర్ రెడ్డి, నరాల జంగయ్య బచ్చు రాజు, ఆలయ మాజీ చైర్మన్లు దేవరకొండ నరసింహ చారి, కాలేరు లక్ష్మణ్, నాయకులు నాగారం శంకర్, పోలిశెట్టి అనిల్, బర్రె నరేష్, దర్గాయి దేవేందర్ అడ్డగుల్ల ఉపేందర్ పాల్గొన్నారు. స్థానిక హనుమాన్ వాడలో ని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో, జగ్గయ్య నగర్‌లో కార్తీకమాస పూజలు చేశారు. అన్నప్రసాద వితరణ చేశారు.హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోఆలయ ప్రధానఅర్చకులు నరేంద్రశర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మెన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురుస్వామి, కోశాధికారి ఘట్టాని, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటిమల్ల రాములు, ఉపాధ్యక్షులు చామ రవీందర్, చింత రవి మంచుకొండ వినోద్, మరియు సభ్యులు పోకల సోమన్నసుగ్గుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలో కార్తీక పౌర్ణమి పండుగలో


రామన్నపేట

భాగంగా కార్తీకదీపాలు వెలిగించడంతోపాటు, సమీపంలోని శివాలయాలకు వెళ్లి వెయినొక్క వత్తులతో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని నిదాన్‌పల్లి గ్రామంలో మల్లన్న గుట్టపై, ఇంద్రపాలనగరంలోని శంకరుని గుట్టపై, బాచుపల్లి గ్రామంలోని కాకతీయుల నాటి పురాతన శివాలయంలో, రామన్నపేటలోని పురాణమఠం శివాలయంలో, మునిపంపుల, వెల్లంకి, సిరిపురం, కక్కిరేణి, లక్ష్మాపురం, శోభనాద్రిపురం, నీర్నేముల గ్రామాలలోని శివాలయాలలో మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. శివాలయాలు భక్తులతో కళకళలాడాయి.


వలిగొండ

వలిగొండరూరల్ : మండలపరిధిలోని వివిధ గ్రామాలలో గల శివాలయాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివునికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలంలోని సంగెం వద్ద గల భీమలింగం వద్దకు వెళ్లాలంటే మూసీ కత్వ నుండి భక్తులు వెళ్ళాల్సి వచ్చేది.అప్పుడు భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యేవి ఇటీవల ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బిడ్జి నుండి శివలింగం వరకు నూతనంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేయడంతో భక్తులు భారీ సంఖ్యలో వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండలకేంద్రంలో, మండలంలోని కొలనుపాక, తూర్పుగూడెం, షర్పునాపురం, మంతపురి తో పాటు, మండలంలోని పలు శివాలయాలలో మహిళా భక్తులు కార్తీక దీపోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొలనుపాకలోని సోమేశ్వరాలయంలో భక్తులు పోటెత్తారు. దాదాపు 20వేల మంది భక్తులు సోమనాథుని దర్శించుకున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.ఆలేరు పట్టణంలోని శ్రీ రంగనాయక ఆలయంలో, ఆలయ ప్రధాన అర్చకులు శేషగిరి ఆధ్వర్యంలో , కొలనుపాక లోనిశ్రీ వీరనారాయణ స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు లకవర్తుల పాండురంగ శాస్త్రి ఆధ్వర్యంలో, మండలంలోని విష్ణు ఆలయాలలో ఆకాశదీపం, ధ్వజస్తంభాల వద్ద వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల అర్చకులు అలేటి రంగన్న పంతులు,వేదాటి సత్యనారాయణశాస్త్రి, శేషగిరి పంతులు,సోమయ్యస్వామి, గంగాధర్‌స్వామి, చంద్రశేఖర స్వామి, పాండు పంతులు పాల్గొన్నారు.

మోత్కూర్ : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నాలుగు గంటల నుంచే భక్తులు, అభిషేకాలు, అర్చనలు అభిషేకాలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చూస్తాను కమిటీ అధ్యక్షులు గుండెగోని రామచంద్రంగౌడ్, బయ్యని రాజు, బుర్ర యాదయ్య, కోమటి మచ్చగిరి, ఉయ్యాలఅంజయ్య, కోమటిజనార్దన్, దెబ్బటిరమేష్, తొట్లయాదయ్య, సుదగాని కృష్ణయ్య బీసీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి.: కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయాలను అందంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. కార్తీకదీపం అలంకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు మహాదేవరాలింగ స్వామి దేవస్థానం తూర్పువాడ తుంగతుర్తి క్షేత్రంలో వేకువ జామున నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జ్యోతిష సిద్ధాంతి డాక్టర్ ఎర్ర హరికిషన్ శివగురు స్వామి వారి ఆధ్వర్యంలో సుమారు 50 మంది శివ స్వాములు పాలుపంచుకున్నారు. డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు దంపతులు పదివేల విలువచేసే మైక్ సెట్ ని గుడికి అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ప్రొప్రైటర్ శ్రీ నారాయణదాసు నరసయ్య దంపతులు శివ స్వాములకు భిక్షను అందజేశారు. శ్రీ గిరి టైలర్స్ ఆకుల పుష్పమ్మ పులిహోర ప్రసాదాన్ని భక్తులకు అందించారు. మాజీ ఎంపీపీ గుండగాని రాములు గౌడ్ దంపతులు స్వామివారిని ప్రత్యేకంగా అభిషేకించారు.

గరిడేపల్లి: మండలంలో గరిడేపల్లి కీతవారిగూడెం పొనుగోడు గ్రామాల్లో ఉన్న శివాలయాలకు శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు. మండలంలో అన్ని గ్రామాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కీత వారి గూడెం లోని శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జాము నుంచే స్వామివారికి రుద్రాభిషేకం సహస్రనామార్చనం విశేష పుష్పాలంకరణ నవ వివిధ హారతులు నిర్వహించారు. మహిళలు వేకువజామునే ఆలయానికి చేరుకునిదీపాలను వెలిగించారు. సాయంత్రం కీతవారిగూడెం గరిడేపల్లి శివాలయాల్లో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం గరిడేపల్లి దేవాలయాల అధ్యక్షులు పాలెల్లి సూరయ్య, రామారావు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు


మఠంపల్లి

ఆలయ పూజారులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ, కొంపెల్లి కృష్ణశాస్త్రి, ఉపేందర్ శర్మ, వెంకటేశ్వర శర్మ, శ్రీనివాస్ శర్మ లు పాల్గొన్నారు.

మఠంపల్లి:కార్తీక పౌర్ణమి సందర్భంగా మట్టపల్లి మహాక్షేత్రంలో శుక్రవారం తెల్లవారుజాము నుండి భక్తులు పోటెత్తారు. వేలాది మంది భక్తులు గురువారం రాత్రి ఆలయానికి చేరుకొని అక్కడే బస చేసి తెల్లవారుజామున కృష్ణా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయంలో దీపాలు వెలిగించి స్వామివారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు, చెన్నూరి విజయకుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ పాల్గొన్నారు.

మోతె: దేవతలారా మమ్ములను చల్లంగా దీవించండి అని భక్తులు తెల్లవారుజాము నుండి మేల్లొని గ్రామాలలో శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి శుక్రవారం నామవరంలో విగ్నేశ్వర సీతారామాంజనేయ దేవాలయాల్లో రాఘవపురం శ్రీ అభయ ఆంజనేయ కంఠమహేశ్వర స్వామి కూడలి సిరికొండ శివాలయాల్లో భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు ఆయా గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోదాడ టౌన్:కార్తీక పౌర్ణమి సందర్భంగా కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంతో పాటు పలు దేవాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామునుండే పెద్ద ఎత్తున పాల్గొని శివుడికి అభిషేకాలతో పాటు మహిళలు ఆలయ పరిసరాల్లో దీపారాధనలు చేశారు. ఆలయంలో ఉన్నటువంటి నాగదేవతకు పాలతో అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. చైర్మన్ జూకూరి. అంజయ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చిలుకూరు:మండలంలోని చిలుకూరు బేతవోలు నారాయణపురం కొండాపురం గ్రామాలలో ఉన్న శివాలయాల కనకదుర్గమ్మ ఆలయాల్లో శుక్రవారం భక్తుల రద్దీ పోటెత్తినది తెల్లవారుజాము నుండి కార్తీక దీపాలు అష్టోత్తర అభిషేక పూజలు భక్తులకు పూజారులు ఘనంగా నిర్వహించారు మహిళలు అయ్యప్ప భక్తులు శివ భక్తులు దీపారాధనలు చేసి నదులలో వదిలారు మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం విశేషం.

తిరుమలగిరి:కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం సూర్యాపేట బీఆర్ఎస్ కౌన్సిలర్ మోరిశెట్టి సుధా శ్రీనివాస్ దంపతులు నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి తిరుమలగిరి మాజీ ఎంపీపీ మరియు మాజీ మార్కెట్ చైర్మన్ కొమ్మినేని సతీష్ హజారై నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు, నాయకులు దయా యాదవ్, బర్ల వెంకన్న, అడ్డబొట్టు చారి పాల్గొన్నారు.